ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
మంగళవారం 28-04-2026 పేజీలు : 16



అసెంబ్లీ ప్రాంగణంలో చేపట్టాల్సిన పనులపైన శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులకు పలు

## మంత్రి అజారుద్దీన్, కోదండరాంతో ఎంఎల్సీలుగా
# ప్రమాణ స్వీకారం



మంత్రి అజారుద్దీన్, కోదండరాంతో ఎంఎల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయించిన శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి. కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, వివేక్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ లు, ఎంఎల్సీలు, ఎంఎల్పీలు

## పెట్రోల్ డీజిల్ పై ప్రజలు ఎవరు
## ఆందోళన చెందకండి...

ప్రతి పెట్రోల్ బంకు వద్ద రెవిన్యూ పోలీస్ సిబ్బంది పర్యవేక్షణ..
వైసిపి నేత అభినయ్ అసత్యపు ఆరోపణలు చేయడం తగదు..
విలేకరుల సమావేశంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం...

6 పేజీలో...

## అక్రమ ఇసుక రవాణా
## ట్రాక్టర్ పట్టివేత



దోమ, ఏప్రిల్ 27(విజన్ ఆంధ్ర ): ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్న పోలీసులు . దోమ మండల పరిధిలో ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను రాకొండ గ్రామ శివారులో దోమ మండల పోలీసులు పట్టుకొని డ్రైవర్ ను విచారించగా ఎలాంటి పత్రాలు లేకపోవడంతో పోలీసుల కేసు నమోదు చేసి ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## పెట్రోల్ బంక్‌లలో 'నో స్టాక్' బోర్డులు...
## ప్రయాణికుల ఇబ్బందులు




4 పేజీలో...

## క్షయ రహిత సమాజమే మన లక్ష్యం



6 పేజీలో...

## బెల్లంపల్లి కూరగాయల మార్కెట్‌లో హోల్‌సేల్ వ్యాపారుల దోపిడీ పై రిటైల్ వ్యాపారుల ఆరోపణలు

2 పేజీలో...

## మల్లూరు బ్రహ్మోత్సవాలా సందర్బంగా అంకుర్పణ

మంగపేట ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర) : మండలంలో మల్లూరులో వెలసిన శ్రీ హేమచల శ్రీ లక్ష్మి నృసింహ స్వామి చెంచు లక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్ల కల్యాణనికి ఆలయ అర్చకులు సోమవారం మొదటి రోజు స్వామి వారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ కార్యక్రమం జరిపారు ఈనెల 27నుంచి మే 6 జరుగు బ్రహ్మోత్సవాలా భాగంగా ఉదయం 9గంటలకు విశ్వక్షేణ పూజ భగవత్ పుణ్యం వచనం రక్షా బంధం ఉత్సవామూర్తుల స్నాపనం సాయకాలం 6గంటలకు అంకుర్పణ కార్యక్రమాలు జరిపారు వీటితోటి మల్లూరు హేమాచల శ్రీ నృసింహ స్వామి చెంచులక్ష్మి ఆదిలక్ష్మి బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు.

## బట్వాన్‌పల్లిలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ



బెల్లంపల్లి ఏప్రిల్ 27 విజన్ అంధ్ర : బీఆర్ఎస్ పార్టీ 26వ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బట్వాన్‌పల్లి గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కె. చంద్రశేఖర్ రావు, అలాగే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు ఆదేశాల మేరకు కార్యక్రమం చేపట్టారు. బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సూచనలతో, బట్వాన్‌పల్లి గ్రామపంచాయతీ కార్యాలయం పక్కన బీఆర్ఎస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పంజాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మాజీ ఎంపీపీ గోమాస శ్రీనివాస్, వార్డు సభ్యులు జాడి అరుణ, గంగాదరి అంకులు, పంజాల పవిత్ర, గొలిశెట్టి ప్రశాంత్, రత్నం సోమయ్య, కొప్పుల అశోక్, సదువుల వెంకటరమణతో పాటు నాయకులు గోనె శేఖర్, దుర్గం హరికృష్ణ, బోర్లకుంట శివరాం, గొలిశెట్టి రాజం తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జెండా ఆవిష్కరణను నిర్వహించారు.

## హ్యూమన్ రైట్స్ జిల్లా కమిటీ సమావేశం

### - డాక్టర్ వీరమనేని సంపత్ రావుకు 'హ్యూమన్ రైట్స్ లీడర్‌షిప్' అవార్డు ప్రదానం

మల్హర్, ఏప్రిల్ 26 విజన్ ఆంధ్ర : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మార్గదర్శి హైస్కూల్‌లో ఆదివారం హ్యూమన్ రైట్స్ జిల్లా కమిటీ సమావేశం అత్యంత ఘనంగా నిర్వహించారు. హ్యూమన్ రైట్స్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు తిర్రి అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు జ్యోతిష్య రెడ్డి, నేషనల్ ఉమెన్ రైట్స్ యాంటీ కరప్షన్ అధ్యక్షులు డాక్టర్ వీరమనేని సంపత్ రావు హాజరయ్యారు.

మానవ హక్కుల పరిరక్షణలో నిరంతరం కృషి చేస్తున్న డాక్టర్ వీరమనేని సంపత్ రావు సేవలను గుర్తించి, నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు జ్యోతిశ్వర్ రెడ్డి ఆయనకు 'హ్యూమన్ రైట్స్ లీడర్‌షిప్' అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా సంపత్ రావును మెమెంటో, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అందరూ పాల్గొని మానవ హక్కుల పరిరక్షణ, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా అధ్యక్షురాలు ప్రేమలత, జిల్లా కమిటీలోని వివిధ విభాగాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు.



### బెల్లంపల్లి కూరగాయల మార్కెట్‌లో

## హోల్‌సేల్ వ్యాపారుల దోపిడీ పై రిటైల్ వ్యాపారుల ఆరోపణలు



బెల్లంపల్లి, ఏప్రిల్ 27 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి కూరగాయల మార్కెట్‌లో హోల్‌సేల్ వ్యాపారుల దోపిడీ తీవ్ర స్థాయికి చేరిందని రిటైల్ వ్యాపారులు, స్థానికులు ఆరోపిస్తున్నారు. హోల్‌సేల్ పేరుతోనే రిటైల్ ధరలకు కూరగాయలు విక్రయిస్తూ చిన్న వ్యాపారులను దెబ్బతీస్తున్నారని వాపోతున్నారు.

మంచిర్యాల, గోదావరి ఖని వంటి సమీప పట్టణాల్లో కూరగాయల ధరలు తక్కువగా ఉన్నప్పటికీ, బెల్లంపల్లిలో మాత్రం అధిక ధరలు వసూలు చేస్తూ లక్షల రూపాయలు ఆర్జిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై ప్రశ్నిస్తే రాజకీయ నాయకుల అండదండలతో బెదిరింపులకు దిగుతున్నారని పలువురు రిటైల్ వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో చిన్న వ్యాపారులు రోజురోజుకు నష్టాల్లో కూరుకుపోతున్నారు , సామాన్య ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూరగాయల ధరలు పెంచడంతో సామాన్యులు కొనుగోలు చేయడానికే భయపడే పరిస్థితి ఏర్పడిందని ప్రజలు చెబుతున్నారు. ఇక రిటైల్ వ్యాపారులు కూరగాయలు తెచ్చుకునేందుకు రోజూ ఆటోలకు రూ. 100 నుంచి రూ. 200 వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని, లాభాల కంటే నష్టాలే ఎక్కువవుతున్నాయని వాపోతున్నారు. హోల్‌సేల్ వ్యాపారాలు కేవలం మార్కెట్ పరిధిలోనే పరిమితం చేయాలని, బయట రిటైల్ అమ్మకాలు నిలిపివేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం రిటైల్ వ్యాపారులు మున్సిపల్ కమిషనర్ సంపత్ , స్థానిక 19వ వార్డు కౌన్సిలర్ సిమ్రాన్ లకు వినతిపత్రం అందజేశారు. సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకుని ధరల నియంత్రణతో పాటు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.

## జాతీయ ఎస్సీ కమిషన్ ను ఆశ్రయించిన ఎట్లా ఎర్రవల్లి దళితులు

### – న్యాయం జరిగేవరకు పోరాటం ఆగదు: శంకర్



షాబాద్, ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర) సామూహిక దాడికి గురైన రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని ఏట్ల ఎర్రవల్లి గ్రామ దళితులు నిందితులను అరెస్ట్ చేయాలని జాతీయ ఎస్సీ కమిషన్ ను ఆశ్రయించారు. దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ ఆధ్వర్యంలో సోమవారం నాడు హైదరాబాదులోని జాతీయ ఎస్సీ కమిషన్ కార్యాలయంలో డైరెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇందుకు స్పందించిన డైరెక్టర్ చేవెళ్ల ఏసీపికి ఫోన్ చేసి నిందితుల పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ మాట్లాడుతూ... దళితుల స్థలాన్ని ఆక్రమించేందుకు ఆధిపత్య వర్గాలు ప్రయత్నించడంతో వ్యతిరేకించిన దళితులపై సురేందర్ రెడ్డి నాయకత్వంలో దాడి చేసి హత్య ప్రయత్నం చేశారని ఆరోపించారు. దళిత సర్పంచిని తన ఏజెంట్లుగా మార్చుకొని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి దళితులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ గ్రామంలో శాంతిభద్రత సమస్యలను సృష్టిస్తున్నారని అన్నారు. దళితులపై దాడి చేసిన సంఘటనలో సురేందర్ రెడ్డి మరో పదహారు మందిపై ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు అయినందున నిందితుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 30 న గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి గ్రామస్తులకు ఎస్సీ ఎస్టీ అత్యాచారాల చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. నిందితులపై చర్య తీసుకోవడంలో పోలీసులు నిర్లక్ష్యాన్ని వివక్షను పాటిస్తే భవిష్యత్తులో ఆందోళనలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత భోజన ఫ్రెంట్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన బాధితులైన మలికి నరసింహ నరేందర్ బాబు జగన్, న్యాయవాది ప్రభాకర్, డి బిఎఫ్ నాయకురాలు శారద తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెర్లలో ఘనంగా వాసవిమాత జయంతి వేడుకలు



మల్హర్, ఏప్రిల్ 26 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్లలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత జయంతి వేడుకలను స్థానిక హనుమాన్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. వాసవి మాత చిత్రపటాన్ని అందంగా అలంకరించి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గ్రామంలో జయంతి సందర్భంగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముందు వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైశ్య సంఘం మండల అధ్యక్షుడు కుక్కుడపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వాసవి మాత జయంతిని అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబుకు , రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ సుజాత కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం సభ్యులు వొళ్ళాల వరప్రసాద్, కుక్కుడపు అశోక్, రేపాల హరీష్ కుమార్, వొళ్ళాల రమేష్, కొడిమ్యాల భాస్కర్, కుక్కుడుపు సత్యనారాయణ, రేపాల ధనుంజయ్, వొళ్ళాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ లో ఘనంగా బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

కొడంగల్,ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర ):కొడంగల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం కొడంగల్ పట్టణ కేంద్రంలో కొడంగల్ మున్సిపల్ రెండో వార్డ్ కౌన్సిలర్ వాణిశ్రీ మధు యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దామోదర్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానంలో విజయం సాధించి మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని, కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మధు యాదవ్ రుద్రారం మధుసూదన్ రెడ్డి,రాఘవేందర్ రెడ్డి,దొడ్ల రవి,మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పెట్రోల్ బంకులలో 'నో స్టాక్' బోర్డులు...

# ప్రయాణికుల ఇబ్బందులు

షాబాద్, ఏప్రిల్ 27(విజన్ ఆంధ్ర) : షాబాద్ మండల పరిధిలోని పెట్రోల్ బంక్‌ల వద్ద 'నో స్టాక్' బోర్డులు కనిపిస్తున్నాయి. ఇంధనం అందుబాటులో లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉద్యోగులకు, అత్యవసర పనుల కోసం బయలుదేరిన వారికి ఈ పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. కొన్ని బంక్‌ల వద్ద ఉదయం నుంచే సరఫరా నిలిచిపోవడంతో, వాహనదారులు కిలోమీటర్ల దూరం వెళ్లి ఇంధనం నింపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీని వల్ల ట్రాఫిక్ సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. బంక్‌ల వద్ద పెద్ద ఎత్తున క్యూలు కనిపించడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంధన కొరతకు సరఫరాలో అంతరాయం కారణమని బంక్ నిర్వాహకులు చెబుతున్నారు. అయితే సమస్య ఎప్పుడు పరిష్కారమవుతుందనే దానిపై స్పష్టత లేకపోవడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. ప్రభుత్వం, ఆయిల్ కంపెనీలు వెంటనే స్పందించి సరఫరా సాధారణం చేయాలని వాహనదారులు కోరుతున్నారు. లేదంటే రాబోయే రోజుల్లో పరిస్థితి మరింత తీవ్రంగా మారే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు.

### కొడంగల్ లో ఘనంగా బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ



కొడంగల్,ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర ):కొడంగల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం కొడంగల్ పట్టణ కేంద్రంలో కొడంగల్ మున్సిపల్ రెండో వార్డ్ కౌన్సిలర్ వాణిశ్రీ మధు యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దామోదర్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానంలో విజయం సాధించి మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని, కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మధు యాదవ్ రుద్రారం మధుసూదన్ రెడ్డి,రాఘవేందర్ రెడ్డి,దొడ్ల రవి,మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాంబండ దేవాలయానికి ఇత్తడి పల్లకి బహుకరణ

కుల్కచర్ల , ఎప్రిల్ 27(విజన్ ఆంధ్ర): కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల గ్రామ పరిధిలోని పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయానికి దాతలు ఇత్తడి పల్లకిని బహుకరించినట్లు ఆలయ ఈవో బాల నర్సయ్య, ఆలయ మాజీ చైర్మన్ మహిపాల్‌రెడ్డి తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా, పొన్నకల్ గ్రామానికి చెందిన వెల్టూరి కుటుంబానికి చెందిన దాతలు రూ.50 వేలు విలువైన ఇత్తడి పల్లకిని పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయానికి బహుకరించారు. ఈవో మాట్లాడుతూ...ప్రతి పౌర్ణమి సందర్భంగా నిర్వహించే స్వామి వారి పల్లకి సేవా కార్యక్రమానికి దాతలు అందించిన పల్లకి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆలయ అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం వెలకట్టలేనిదన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు దశరథం, పాండుశర్మ, తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో బిఆర్ఎస్ ఆవిర్బవ దినోత్సవం



మంగపేట ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర) : ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ బడే నాగజ్యోతి జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆదేశాల మేరకు మంగపేట మండల కేంద్రంలో ఘనంగా భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు తెలంగాణ తల్లి విగ్రహనికి పూలమాల వేసినా మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్ పార్టీ జెండా ను ఎగరవేసిన మంగపేట గ్రామ కమిటీ అధ్యక్షులు నూనె లింగయ్య ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోరం సంతోష్ పాక్స్ మాజీ డైరెక్టర్ సింగరిబోయిన నర్సయ్య మాజీ మహిళా అధ్యక్షురాలు కాటూరి సుగుణ మైనార్టీ మండల అధ్యక్షులు అఫ్జల్ గ్రామ కమిటీ అధ్యక్షులు రావుల రమణ పండ శ్రీను పుల్లారావు మైనార్టీ నాయకులు అయూబ్ బుట్టో మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కేక్కం జగదీష్ జిల్లా నాయకులు కొమరం సిద్దు మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి పార్టీ నాయకులు దంతనపల్లి నరేందర్ పంజాల సత్యం యర్రంశెట్టి రామకృష్ణ ముగల రమేష్, యూత్ నాయకులు సత్తార్ సుంకోజు ప్రశాంత్ బొడ మహేష్ గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ ముగల రాము పాల్గొన్నారు

# నేడు గాజుల రామారంలో రావుల శేషగిరి 'సంకల్ప యాత్ర'

**- 9వ రోజుకు చేరిన 'గడప గడపకు బీజేపీ' కార్యక్రమం**

**- బతుకమ్మ బండ శివాలయం నుండి యాత్ర ప్రారంభం**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర): భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "గడప గడపకు బీజేపీ" కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోంది. బీజేపీ నాయకులు రావుల శేషగిరి నేతృత్వంలో సాగుతున్న 'సంకల్ప యాత్ర' నేడు (మంగళవారం) 9వ రోజుకు చేరుకుంది.

**నేటి కార్యక్రమ వివరాలు:**

నేడు (ఏప్రిల్ 28, మంగళవారం) ఉదయం 9:00 గంటలకు గాజుల రామారం డివిజన్‌లోని దేవేందర్ నగర్ బతుకమ్మ బండ శివాలయం వద్ద ఈ యాత్ర ప్రారంభం కానుంది. తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించి, అనంతరం రావుల శేషగిరి స్థానిక బస్తీల్లో పర్యటించనున్నారు.

**ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యం:**

ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించడంతో పాటు, స్థానిక సమస్యలను నేరుగా ప్రజల నుంచి తెలుసుకోవడమే ఈ యాత్ర ప్రధాన ఉద్దేశమని పార్టీ శ్రేణులు వెల్లడించాయి. గత ఎనిమిది రోజులుగా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, నేడు కూడా అదే ఉత్సాహంతో యాత్ర కొనసాగుతుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ స్థానిక నాయకులు పిలుపునిచ్చారు.

# ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని తహసీల్దార్ కు వినతిపత్రం



జన్నారం, ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర) : కొనుగోలు కేంద్రాలలో వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారబించా లని బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. జన్నారం మండలం లోని పలు గ్రామాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వెంటనే రైతులవద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బీఆర్ ఎస్ నాయకులు డిమాండ్ చేస్తూ సోమవారం రోజున పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ బక్కయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రం రాజారాం రెడ్డి మా ట్లాడుతూ పలు గ్రామాలలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో రై తులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తర లించి తూకం కోసం ఎదురుచూస్తున్నారని ధాన్యా న్ని కొనుగోలు చేయడం మాత్రం ప్రారంభించలేదని అన్నారు. ప్రతిరోజు వాతావరణంలో మార్పులు వ స్తున్నాయని ఎప్పుడు వర్షాలు పడతాయో తమ పంట తడిసి ఎక్కడ నష్టం వాటిల్లుతుందో అని రై తులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. వెంట నే అధికారులు నిర్లక్ష్యం వహించకుండ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్, పట్ట ణ అధ్యక్షుడు బాలసాని శ్రీనివాస్, భరత్ కుమార్, ఫజల్ ఖాన్, సీనియర్ నాయకులు సత్యం, ప్రభు దాస్,నర్సాగౌడ్, నర్సింహులు, రెడ్డి, దాసరి శ్రీనివా స్, శ్రీనివాస్ రెడ్డి, భూతం శ్రీను, లక్ష్మన్, ఇప్ప రాకే ష్, మహేష్, సాగర్, రవి , రాజన్న, తదితరులు పా ల్గొన్నారు.

## కౌలు రైతులకు తక్షణమే గుర్తింపు కార్డులు ఇవ్వాలి– ఆర్టీఐ ఫోరం డిమాండ్

మల్హార్, ఏప్రిల్ 27 విజన్ ఆంధ్ర : రాష్ట్రంలోని కౌలు రైతుల కష్టాలను గుర్తించి ప్రభుత్వం వారికి వెంటనే గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, కో–కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కౌలు రైతులు అధికారిక గుర్తింపు లేక పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాదంతా కష్టపడి పంట పండించినా, ప్రభుత్వానికి అమ్ముకునే హక్కు లేకపోవడం దారుణమన్నారు. చివరకు పట్టేదారు పేరున పంటను విక్రయించి, తమ కష్టార్జితం కోసం వారిని అడుక్కోవాల్సిన దుస్థితి నెలకొందని విమర్శించారు. బ్యాంకుల నుండి సాగు రుణాలు అందక, ప్రైవేట్ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి, అవి తీర్చలేక కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వారు ఆవేదన చెందారు. 2011 భూ అధీకృత వాస్తవ సాగుదారుల చట్టం ప్రకారం ప్రభుత్వం తక్షణమే స్పందించి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తద్వారా భూపాలపల్లి జిల్లాలోని సుమారు 20 వేల మంది కౌలు రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ బీరప్ప స్వామి కామరాతిదేవి కళ్యాణ మహోత్సవం

కుకునూరుపల్లి, ఏప్రిల్ 27,విజన్ ఆంధ్ర : మండల కేంద్రం అయిన కుకునూరు పల్లి గ్రామంలో సోమవారం శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా బీరప్ప గుడిలో పెద్దపట్నం వేసి జరిపారు. ఉదయం బియ్యం, సుంకు, డోలు చప్పుళ్ళ ఒగ్గు కళాకారుల విన్యాసాల మధ్య గ్రామస్తులు ఆలయానికి చేరుకున్నారు. అనంతరం లింగాలకు గంగలో స్నానం చేయించి తీసుకొచ్చారు. మహిళలు బోనాలతో శివశత్తుల పూనకాలు ఒగ్గు కళాకారులు విన్యాసాలను నిర్వహించారు.శ్రీశ్రీ బీరప్ప స్వామి, కామరాతి దేవి కళ్యాణ మహోత్సవంలో కురుమ సంఘం గ్రామస్తులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం..

కుకునూరుపల్లి, ఏప్రిల్ 27,విజన్ ఆంధ్ర : కుకునూరుపల్లి మండల కేంద్రంలో సోమవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఇంద్ల కనకయ్య, ఉపసర్పంచ్ దొంతి సత్తయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొద్దుటూరు శ్రీనివాస్ గుప్తా, కాంగ్రెస్ నాయకులు రెడ్డమైన రవీందర్, కొంతం కర్ణాకర్, ఈగ తిరుపతి, రైతులు, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిగూడ లో వార్డు సభ్యులతో సహా పదిమంది బారాసలోకి చేరిక

**- ఉచిత హామీలు నమ్మి మోసపోయాం: వార్డు సభ్యులు మల్లేశ్**



షాబాద్,ఏప్రిల్ 27(విజన్ ఆంధ్ర) షాబాద్ మండల పరిధిలోని మల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన వార్డు సభ్యులు మల్లేష్ తో పాటు పదిమంది వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బారాసలో చేరారు. మాజీ జెడ్పిటిసి అవినాష్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ప్రభుత్వం మాటకారి ప్రభుత్వమని చేతగాని ప్రభుత్వమని అవినాష్ రెడ్డి విమర్శించారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి పేదలతో ఆటలాడుకుంటుందని కోపగించారు. పేరుకు మాత్రమే అంటున్నారు. ఊరికి ఐదు ఆరు ఇల్లు ఇచ్చి ప్రతి ఇంటిని ఒక రోజు ప్రారంభిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వము తమకు ఏమాత్రం న్యాయం చేయడం లేదు అందుకే బారాసలోకి చేరుతున్నట్లు వారి తెలిపారు మల్లారెడ్డి గూడ నాయకులు గణేష్ ఆధ్వర్యంలో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ గౌడ్,రవీందర్ గౌడ్,సంజీవ,కుమార్, గణేష్,వెంకటయ్య, ఆంజనేయులు,శ్రీకాంత్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కాంగ్రెస్ 'సమన్వయకర్త'గా కూన శ్రీశైలం గౌడ్ నియామకం

**- కార్యకర్తల్లో నూతనోత్తేజం.. 'సంఘటన్ సృజన్ అభియాన్'కు శ్రీకారం**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కు కాంగ్రెస్ అధిష్టానం కీలక బాధ్యతలు అప్పగించింది. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త (కో-ఆర్డినేటర్) గా ఆయన్ను నియమిస్తూ పార్టీ నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగింది.

**క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం**

కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సంఘటన్ సృజన్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా కూన శ్రీశైలం గౌడ్ ఈ బాధ్యతలను స్వీకరించనున్నారు. ఈ బాధ్యతల్లో భాగంగా ఆయన ప్రధానంగా కింది అంశాలపై దృష్టి సారించనున్నారు:

కమిటీల నియామకం: కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని మండలాలు, పట్టణాలు, అనుబంధ విభాగాలు మరియు గ్రామ స్థాయి వరకు పటిష్టమైన కమిటీలను నియమించడం. సమన్వయం: పార్టీ శ్రేణులను ఏకం చేసి, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం. కాలపరిమితి: నిర్దీత కాలపరిమితిలోగా బూత్ స్థాయి నుండి పార్లమెంట్ స్థాయి వరకు కమిటీల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేయడం.

**అధిష్టానానికి కృతజ్ఞతలు**

తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించినందుకు కూన శ్రీశైలం గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన మీనాక్షి నటరాజన్ కి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్కి శ్రీశైలం గౌడ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి, కార్యకర్తలను సమన్వయం చేస్తూ ముందుకు సాగడానికి నా వంతు కృషి చేస్తాను," అని పేర్కొన్నారు. శ్రీశైలం గౌడ్ నియామకం పట్ల కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఆయన సుదీర్ఘ రాజకీయ అనుభవం క్షేత్రస్థాయిలో పార్టీకి కొత్త ఊపునిస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## పాట్లి మహారాజ్ దేవాలయ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే.



తాండూరు, ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర) పోట్లీ మహారాజ్ దేవాలయం ఆవరణలో చేపడుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పరిశీలించారు. సోమవారం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తాండూరు పట్టణంలోని పోట్లి మహారాజ్ దేవాలయ ఆవరణలో జరుగుతున్న అభివృద్ధి పనులను, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పట్టణ ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పనుల పురోగతిని సమీక్షించి, నిర్మాణ పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు సమృద్ధిగా ఉండేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని అన్నారు. దేవాలయ ఆవరణ అభివృద్ధి ద్వారా భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యమని తెలిపారు. అలాగే, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తయిన తర్వాత స్థానిక వ్యాపారులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, పట్టణ ఆర్థికాభివృద్ధికి ఇది తోడ్పడుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రతి పనిలో పారదర్శకత మరియు నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు, దేవాలయ చైర్మన్ ప్రసాద్ గౌడ్, అధికారులు, కౌన్సిలర్ లు, నాయకులు ఉన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలి

**- కుత్బుల్లాపూర్‌లో భారీ ఎత్తున పోస్ట్ కార్డ్ సంతకాల సేకరణ కార్యక్రమం**

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27(విజన్ ఆంధ్ర): చట్టసభల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించేలా 'మహిళా రిజర్వేషన్ బిల్లు'ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గళమెత్తాయి. అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా పిలుపు మేరకు, రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మార్గదర్శకత్వంలో సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వినూత్న నిరసన చేపట్టారు.

**- పోస్ట్ కార్డ్ ఉద్యమంతో కేంద్రానికి హెచ్చరిక**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 131వ డివిజన్ అధ్యక్షురాలు సుజాత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోస్ట్ కార్డ్ సంతకాల సేకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మీ, టిపిసిసి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ మొహమ్మద్ జాకీర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లు విషయంలో కాలయాపన చేస్తోందని విమర్శించారు. మహిళల సాధికారత కేవలం మాటల్లో కాకుండా చేతల్లో చూపాలని, వెంటనే బిల్లును అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. వేల సంఖ్యలో



సంతకాలు చేసిన పోస్ట్ కార్డులను రాష్ట్రపతికి, ప్రధానికి పంపిస్తున్నట్లు వెల్లడించారు.

**కదంతొక్కిన మహిళా శ్రేణులు**

ఈ కార్యక్రమంలో పార్టీ పట్ల నిబద్ధత కలిగిన మహిళా నాయకురాళు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాల్గొన్న వారిలో: మేడ్చల్ మహిళా కాంగ్రెస్: ప్రధాన కార్యదర్శి జాజాల రమ్య, నారాయణమ్మ, ఏ-బ్లాక్ ప్రతినిధులు: ఉపాధ్యక్షురాలు నాగశిరోమణి, ప్రధాన కార్యదర్శి అశ్విని, కార్యదర్శులు లత, మాధవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జాజాల అర్చన, బి-బ్లాక్ ప్రతినిధులు: ఉపాధ్యక్షురాలు నారాయణమ్మ,

131 డివిజన్ ప్రతినిధులు: ఉపాధ్యక్షురాలు మమత, ప్రధాన కార్యదర్శి సంగీత, కార్యదర్శి దుర్గారాణి, సహాయ కార్యదర్శి అంకిత, నవ్య, స్రవంతి, లావణ్య, ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తిని చాటిచెప్పేలా సాగిన ఈ కార్యక్రమం స్థానికంగా అందరి దృష్టిని ఆకర్షించింది. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు ఈ సందర్భంగా నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

# పెట్రోల్ డీజిల్ పై ప్రజలు ఎవరు ఆందోళన చెందకండి...

**ప్రతి పెట్రోల్ బంకు వద్ద రెవిన్యూ పోలీస్ సిబ్బంది పర్యవేక్షణ..**

**వైసిపి నేత అభినయ్ అసత్యపు ఆరోపణలు చేయడం తగదు..**

**విలేకరుల సమావేశంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం...**



తిరుపతి, ఏప్రిల్ 27 : తిరుపతి తిరుమల లాంటి ఆధ్యాత్మిక క్షేత్రాలలో పెట్రోల్ డీజిల్ పై వస్తున్న అపోహలను ప్రజలు ఎవరు నమ్మకండి, పెట్రోల్ డీజిల్ ప్రజలకు అందుబాటులో ఉన్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం తెలిపారు. సోమవారం సాయంత్రం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

తిరుపతి నగరంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

తిరుపతి, తిరుమల ఆధ్యాత్మిక ప్రదేశాలకు దేశ విదేశాల నుండి కోట్లాది మంది భక్తులు తిరుపతి, తిరుమలలకు విచ్చేసే పవిత్ర పుణ్యక్షేత్రం కావడంతో ఇక్కడ ఇంధన సరఫరాపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ స్వయంగా పరిస్థితిని ప్రతిరోజూ సమీక్షిస్తూ, ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సమయంలో వైఎస్సార్సీపీ నాయకుడు భూమన అభినయ్ అవగాహన లేకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, ఇంధన నిల్వలు లేవని అసత్య ప్రచారం చేయడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటుండగా, ప్రతిపక్ష నాయకులు తప్పుడు ప్రచారాలతో ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని విమర్శించారు. అలాంటి ఫేక్ న్యూస్ కారణంగానే కొంతమంది ఒకేసారి పెట్రోల్ బంకులకు రావడంతో క్యూలైన్లు ఏర్పడుతున్నాయని, తెలియని విషయాలపై మాట్లాడక ముందు బాధ్యతగా వ్యవహరించాలని డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం హితవు పలికారు.

అదేవిధంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ తో సహా అధికారయంత్రాంగం కూడా తిరుపతిలో పెట్రోల్, డీజిల్ సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా కృషి చేస్తున్నారని చెప్పారు.

ప్రజలు, వాహనదారులు, భక్తులు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవాలనే ఆందోళనతో ఒకేసారి బంకుల వద్దకు వెళ్లడం వల్ల తాత్కాలిక ఒత్తిడి ఏర్పడుతోందని, కావున ఎవరూ భయాందోళనలకు గురికాకుండా అవసరమైనంత మాత్రమే వినియోగించాలని సూచించారు.

ఇంటి వద్ద లేదా వాహనాల్లో అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ నిల్వ ఉంచడం భద్రతాపరంగా కూడా మంచిది కాదని, ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. అత్యవసర ప్రయాణాలు, ఉద్యోగ అవసరాలు, సేవా కార్యక్రమాలకు మాత్రమే ఇంధనాన్ని వినియోగిస్తే అందరికీ సమానంగా అందుబాటులో ఉంటుందని తెలిపారు.

సోషల్ మీడియా వేదికలలో వస్తున్న అపోహలు, అసత్య ప్రచారాలను నమ్మవద్దని, అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని సూచించారు. తాత్కాలిక పరిస్థితిని ప్రజలు సహనంతో ఎదుర్కొంటే త్వరలోనే పూర్తిస్థాయిలో సాధారణ పరిస్థితులు నెలకొంటాయని చెప్పారు. తిరుపతి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ నిరంతరం ప్రతి పెట్రోల్ బంక్ వద్ద రెవెన్యూ, పోలీస్ సిబ్బందిని పెట్టి పరిస్థితులను ఎప్పటికి అప్పుడు పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అప్రమత్తంగా పనిచేస్తోందని, త్వరలో పూర్తిగా సాధారణ స్థితికి వస్తుందని తెలిపారు.

తిరుపతి ప్రజలు, భక్తులు ప్రశాంతంగా ఉండాలని, ఎలాంటి అపోహలను నమ్మవద్దని కోడూరు బాలసుబ్రమణ్యం విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ, పుష్పావతి యాదవ్, బీజే కృష్ణా యాదవ్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు,విశ్వనాథం , ప్రమోద్ కుమార్, సతీష్ పాల్గొన్నారు.

## వైద్యాధికారులకు సర్వీస్ రూల్స్ పై శిక్షణ



నిజామాబాద్ ఏప్రిల్27:( విజన్ ఆంధ్ర) జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులకు సర్వీస్ రూల్స్ నియమ నిబంధనలు చట్టాలు ఉద్యోగుల సర్వీసులో ఎదురయ్యే సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకోవాలి. డిస్ట్రిక్ట్ ఆఫీసు మ్యానువల్ పై, న్యాయపరమైన సలహాలు సూచనలు చట్టానికి లోబడి ఏ విధంగా పరిష్కరించుకోవచ్చు,కండక్ట రూల్స్ కు లోబడి ఎటువంటి చర్యలు తీసుకోవాలి మొదలగు అనేక అంశాలపై శిక్షణను రిటైర్డ్ లేబర్ ఆఫీసర్ యోహాన్ గారు ఇవ్వడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో ఏవో సుమంత్ కుమార్, జిల్లా ఉప వైద్యాధికారులు డాక్టర్ రవీందర్ డాక్టర్ సికందర్ నాయక్ డాక్టర్ సమత మరియు వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

## ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షుడు సంజీవ రెడ్డి ని కలసిన నాగిరెడ్డి



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 27: భారత జాతీయ ఐ.ఎన్.టి.యు.సి అద్యక్షులు, ప్రపంచ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ జి .సంజీవ రెడ్డి ని సోమవారాం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అద్యక్షులు డాక్టర్ పి నాగిరెడ్డి , ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర నాయకులు భాస్కర్ రెడ్డి లు మర్యాద పూర్వకంగా కలసి శాలువతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో గల కార్మిక సంఘాలు వాటి ఉనికి అలాగే ప్రవైట్ పరిశ్రమలు వాటిలో పని చేస్తున్న కార్మికుల పరిస్థితి గత ప్రభుత్వము అనుసరించిన విధానాలు అలాగే కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలు కూడా మూలిగే నక్క పై తాటి కాయ లాగ ఉన్నాయని. వీటన్నిటికి మంచి ప్రయోజనం కలిగించే ప్రభుత్వ కేవలం కాంగ్రెస్ పార్టీ కేంద్రములో, రాష్టం లో అధికారము కలిగి ఉండాలని దేశములో, రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే పారిశ్రామిక వేత్తలు బాగుండాలని అప్పుడే కార్మికులకు మంచి రోజులు వస్తాయని అందుకు అందరము కలసి కట్టుగా కాంగ్రెస్ పార్టీ నేతలు పని చేస్తూ దేశములో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానిని చేయాలని ముచ్చటించుకున్నారు. అనాటి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ లాంటి నేతలు బిహెచ్ఇఎల్ , ఐడిపిఎల్, ఐడిఎల్, బీడీఎల్, ఈసీఎల్, మీదానీ , ప్రాగ టూల్స్, హెచ్ఎంటి, హెచ్.సి.ఎల్ లాంటి అనేక సంస్థలు స్థాపించి ఎంతో మంది కార్మికులకు ఉపాధి కిల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. అయితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పరిశ్రమలను తెగ నవ్వడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో భిక్షపతి గౌడ్, సలీం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ రహిత సమాజమే మన లక్ష్యం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని చేయనీయంత్రణ విభాగం ఆధ్వర్యంలో ఈరోజు ఐడి ఓసి సమావేశ మందిరంలో క్షయం రహిత గ్రామపంచాయతీల కు జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు శ్రీ కిరణ్ కుమార్ గారి చేతుల మీదుగా అవార్డుల ప్రధానోత్సవం జరిగినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజశ్రీ గారు తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ క్షయ రహిత సమాజమే మన అందరి లక్ష్యం అన్నారు. కేవలం 18 గ్రామపంచాయతీలే కాకుండా జిల్లాలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల్లో పట్టణాల్లో క్షయ రహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు. డీఎంహెచ్ఓ మాట్లాడుతూ టిబి ముక్తభారత్ అభియాన్ 1.0 గత సంవత్సరం 28వ తేదీ మే నెలలో ప్రారంభించడం జరిగింది. దీనిలో భాగంగా జిల్లాలో 342,889 మంది జనాభాను టార్గెట్ గా నిర్ణయించగా, 88000 మందికి మొబైల్ ఎక్రే ద్వారా పరీక్షలు నిర్వహించడం జరిగింది. 13000 మందికి సిబి నాట్ ద్వారా పరీక్షలు నిర్వహించడం జరిగింది. వీరిలో 489 మందికి క్షయ పాజిటివ్గా నిర్ధారణ కాగా, పాత క్షయ వ్యాధిగ్రస్తులు1255 ఉన్నారు. ఈ సంవత్సరం మార్చి 24వ తేదీన టీవీ ముక్తభారత అభియాన్ 2.0 ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో



జిల్లాలో112 గ్రామాలలో మూడు డిజిటల్ ఎక్రే మిషన్ లు మరియు 8 టీబీ నాట్ మిషన్ల ద్వారా పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో ఇంకా హెచ్ఐవి, హెచ్బీఎస్ ఏజీ, వైడల్, హెచ్బి ,బిపి ,ఆర్ బి ఎస్ మొదలగు పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. సందర్శన లో 205 ఎక్రే పరీక్షలు నిర్వహించ డం జరిగింది. ఎదీ ముక్త్ గ్రామపంచా యతీ లకు ఇచ్చిన అవార్డ్స్ ను సర్పంచులతోపాటు, వైద్యాధికారులు స్థానిక గ్రామ నికి చెందిన ఆశా కార్యకర్తలు ఉన్నారు. 2026 సంవత్సరం కి 18 +ా లూ ఈ అవార్డు లను పొందినవి. వీటిలో పోతునూరు మరియు తాళ్ల రామడుగు సిల్వర్ అవార్డు పొందినవి.. మిగిత +ా కాంస్య అవార్డు పొందినవి..

టీబీముక్త్ గ్రామ పంచాయతీ ల ముఖ్య ఉద్దేశ్యం గ్రామాలలో ఎదీ వ్యాది నియంత్రణ చేపట్టడం మరియు కొత్త కేసులు నమోదు కాకుండా ముందస్తు పరిక్షలు (టెస్ట్ ) చేయడం, ఎదీ పై అవాగాహన చేయడం మరియు ఎదీ వ్యాధిగ్రస్తులకి సరిఅయిన చికిత్స అందిచడం. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గారి చేతులమీదుగా టీవీ ముక్తభారత అభియాన్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. క్షయ వ్యాధి నియంత్రణలో జిల్లాలో అంకితభావంతో పనిచేసిన సిబ్బంది రేడియో గ్రాఫర్ కాలేద్, ఎస్ టి ఎస్ లు స్రవంతి ,పద్మ, టీబీహెచ్వీలు ఏ జెన్ అహ్మద్, విజయ మాల, ల్యాబ్ టెక్నీషియన్ స్వరాజ్యలకు మేమశీటోలు అందించడం జరిగింది.

ఇంకా

ఈ కార్యక్రమం లో జెడ్పి సీఈవో సాయా గౌడ్, డిఆర్డిఏ పిడి సాయన్న, డి ఎం హెచ్ ఓ ణతీ రాజశ్రీ , జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా క్షయ నియంత్రణ అధికారి డా . దేవి నాగేశ్వరి ,జిల్లా అధికారులు మరియు గ్రామ సర్పంచ్లూ, పంచాయతీ సెక్రటరీలు ,వైద్య సిబంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో పులిహోర వితరణ

నిజామాబాద్, ఏప్రిల్ 27 :( విజన్ ఆంధ్ర ) ఆయా సమస్యలపై అర్జీలు సమర్పించేందుకు ప్రజావాణి కార్యక్రమానికి తరలివచ్చే వారి కోసం సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో పులిహోర వితరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ చేతుల మీదుగా పులిహోర పంపిణీ చేశారు. వేసవి ఎండలు తీవ్రరూపం దాలుస్తున్న నేపథ్యంలో, ప్రజావాణి కార్యక్రమానికి ప్రతి సోమవారం సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజల కోసం పులిహోర పంపిణీ కార్యక్రమం చేపట్టామని, ప్రతి సోమవారం దీనిని కొనసాగిస్తామని సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ ప్రతినిధులు తెలిపారు. కాగా, రాజస్థానీ వాకర్స్ గ్రూప్ సౌజన్యంతో చల్లటి తాగునీటిని సమకూర్చారు. ఫోరం ప్రతినిధులను, వాకర్స్ గ్రూప్ బాధ్యులను అదనపు కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, సీనియర్ సిటిజన్స్ ఫోరం, వాకర్స్ గ్రూప్ ప్రతినిధులు పాల్గొన్నారు

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావదినోత్సవ వేడుకలు

**-రానున్నది మళ్ళీ కేసిఆర్ ప్రభుత్వమే - మండల అధ్యక్షులు బుచ్చయ్య.**

**-గ్రామ గ్రామాన రేప రేప లాడిన గులాబీ జండా.**



అందోల్ /మెదక్ ఏప్రిల్ 27(విజన్ ఆంధ్ర ): అందోల్ నియోజకవర్గం రేగోడ్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావం సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గులాబీ జండాను రేగోడ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుచ్చయ్య ఆవిష్కరించారు.రేగోడ్ గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్ గాంధీ చౌక్ వద్ద గ్రామ పార్టీ బిఆర్ఎస్ పార్టీ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం నూటికి నూరుపాళ్ళు వస్తుందని అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో సామాన్య ప్రజలకు ఒరిగింది ఏమిలేదని ఈ రెండున్నర సంవత్సరాలనుండి ప్రజలు నానా కష్టాలు పడుతున్నరని ఎక్కడ చూసిన విధ్వంసం మిగిలిందని మండిపడ్డారు. ప్రజలకు, తెలంగాణ రాష్టానికి మేలు జరగాలంటే మళ్ళీ తప్పకుండ కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడాలని అందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.మండలం లోని టి. లింగంపల్లిలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దూదేకుల షాదుల్ ఆధ్వర్యంలో గ్రామ పార్టీ శ్రేణులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ జండాను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గులాబీ పార్టీ సైనికులు, కేసీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# ఉప్పరిగూడెంలో అధ్వాన్నంగా పారిశుద్ధ్యం: వ్యాధుల బారిన పడుతున్న గ్రామస్తులు!

చౌటకూర్ ఏప్రిల్ 27( విజన్ ఆంధ్ర) :-చౌటకూర్ మండల పరిధిలోని ఉప్పరిగూడెం గ్రామంలో పారిశుద్ధ్యం పూర్తిగా లోపించడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని పలు వీధుల్లో మోరీలు (డ్రైనేజీ కాలువలు) శుభ్రం చేయకపోవడంతో మురుగు నీరు ఇళ్ల ముందు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజలు పలుమార్లు ఈ సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినా సరైన చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి కూడా సమస్యను తెలియజేసినప్పటికీ, సర్పంచ్ స్పందించకపోవడం గమనార్హం. మోరీలు శుభ్రం చేయకపోవడంతో మురుగు నీరు నిల్వ ఉండి దోమల పెరుగుదలకు కారణమవుతోంది. ఇప్పటికే గ్రామంలో చిన్నపిల్లలు, వృద్ధులు జ్వరాలు, వైరల్ వ్యాధులతో బాధపడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. పారిశుద్ధ్యం లోపంతో గ్రామంలో ఆరోగ్య సమస్యలు



మరింత పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టి ప్రజలను ఈ సమస్యల నుండి రక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# జిల్లా మీసేవ ఫెడరేషన్ సమావేశం విజయవంతం

**- కమిషన్ పెంపుకు కృతజ్ఞతలు .**

**..జిల్లా మీసేవ ఫెడరేషన్ అధ్యక్షులు సితారే క్షవీన్,**

నిజామాబాద్ ఏప్రిల్ 27 :( విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన జిల్లా మీసేవ ఫెడరేషన్ ముఖ్య సమావేశం విజయవంతమైంది.జిల్లా అధ్యక్షుడు సితారే క్షవీన్ రాజ్, జిల్లా కార్యదర్శి మొహమ్మద్ సాహిద్ అలీ నాయకత్వంలో జరిగిన ఈ సమావేశంలో మీసేవ రంగానికి సంబంధించిన పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.మీసేవ కమిషన్ల పెంపుపై నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తూ,రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు,కమిషనర్‌కు ప్రతీకాత్మకంగా పాలాభిషేకం నిర్వహించారు.జిల్లా అధ్యక్షుడు సితారే క్షవీన్ రాజ్ మాట్లాడుతూ కమిషన్ పెంపు ఉద్యమ ఫలితమని పేర్కొన్నారు,మీసేవ నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలు ఇంకా పూర్తిగా పరిష్కారం కాలేదని,వాటి పరిష్కారం వరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.తెలంగాణ మీసేవ ఫెడరేషన్ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.రాష్ట్ర అధ్యక్షుడు బైర శంకర్ మాట్లాడుతూ,మీసేవ నిర్వాహకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.కమిషన్ పెంపు సానుకూల నిర్ణయమని పేర్కొంటూనే,మిగిలిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్రంలో ఇప్పటికే పలు జిల్లాల్లో జనాభాకు మించిన మీసేవ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. సుమారు ఎనిమిది జిల్లాల్లో ఈ పరిస్థితి కొనసాగుతున్నందున,కొత్త మీసేవ కేంద్రాలకు తాత్కాలికంగా అనుమతులు లేవు.అలాగే నిజామాబాద్ జిల్లాకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.రాష్ట్ర కమిటీ రాకతో నిజామాబాద్ జిల్లా మీసేవ ఫెడరేషన్ సభ్యుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు,జిల్లా కార్యవర్గ సభ్యులు,మీసేవ నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మేడే ఉత్సవాలను గ్రామ గ్రామాన ఘణంగా నిర్వహించాలి - ఏఐటీయూసీ

ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో పోలం కొండయ్య అధ్యక్షతన జరిగిన ఏఐటియుసి ములుగు జిల్లా కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఏఐటీయూసీ ములుగు జిల్లా ఇన్చార్జ్ నరాటి ప్రసాద్ గారు మరియు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ గారలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రధానంగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను తొలగించి నాలుగు కోడ్స్ గా మార్చి కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే విధంగా తయారుచేసిన కోడ్స్ ను విరమించుకొని యధావిధిగా సామాన్య కార్మికులకు కూడా ఉపయోగపడే విధంగా ఉండే కార్మిక చట్టాలను ఎదా విధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మేడే ఉత్సవాలను కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై తిరుగుబాటు చేసే విధంగా మేడే స్ఫూర్తి తోని మరో ఉద్యమానికి సిద్ధమయ్యే విధంగా ఉండాలని కోరారు కేంద్రంలోని నరేంద్ర మోడీ




ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఎన్నికల హామీలను తుంగలో తొక్కి కార్మికులకు కనీస హక్కులు కూడా లేకుండా ఉండే విధంగా ప్రయత్నం చేస్తుంది అన్నారు కనీస వేతనాల ఊసే లేదు సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయడం లేదు కేవలం రూపాయలు వెయ్యి వేతనంతో కూడా పనిచేసే కార్మికులు ఇప్పటికీ ఉన్నారు అంటే కేంద్ర ప్రభుత్వ వైఖరి ఏమిటో ప్రజలు ప్రజాస్వామిక వాదులు కార్మికులు ఆలోచన చేయాలని అన్నారు ఒక వైపు కార్మికులు స్కిల్డ్ వర్కర్స్ కి రోజుకి రూపాయలు 753 /-ఉండాలని ఒకవైపు చెబుతూ 100 రూపాయల కూడా అందించే విధంగా లేని విధానాలను ఏమని అనాలి అన్నారు కనుక కనీస వేతనాల అమలుకై కాంట్రాక్టు థర్డ్ పార్టీ అవుట్సోర్సింగ్ విధానాలకు స్వస్తిపలికి ప్రతి ఒక్కరిని పర్మినెంట్ ఉద్యోగులుగా నియమించాలని డిమాండ్ చేశారు ఇవన్నీ జరగాలంటే సమరసిల ఉద్యమాలకు సిద్ధం కావాలని అందులో భాగంగా మే ఒకటవ తేదీన జరిగే మేడే ఉత్సవాలను గ్రామ గ్రామాన కార్మిక వార్డులలో అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను నిర్వహించాలని ఆ మేడేస్ఫూర్తితోని పై డిమాండ్ల సాధనకు సిద్ధ కావాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో పాల్గొన్న వారు పోరెడ్డి ప్రమీల,పోలం కొండయ్య, గడ్డం భారతి, కుడుముల సమ్మక్క, బండారి శ్రీనివాస్, సామల రమ, వడి సారయ్య, గుంజె శ్రీనివాస్,పెద్ద కాసు వినోద్, శ్యాంసుందర్, కొక్కుల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు

## డీజిల్, పెట్రోల్ ఔట్ లెట్లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. శ్రీధర్ చెరుకూరి



కడప, ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర) కడప నగర పరిధిలోని అలంఖాన్ పల్లె వద్ద సోమవారం ఇండియన్ ఆయిల్, దుర్గా హిందూస్తాన్ పెట్రోల్ డీజిల్ బంకులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆకస్మికంగా తనిఖీ చేసారు. ప్రస్తుతం డీజిల్, పెట్రోల్ సరఫరా, నిల్వల విషయంలో ప్రజల్లో నెలకొన్న ఆందోళన పరిస్థితుల నేపథ్యంలో నిబంధనల మేరకే ఇంధనాన్నీ వినియోగదారులకు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్. సూచించారు ప్రస్తుతం డీజిల్, పెట్రోల్ ఔట్ లెట్లలో స్టాకు, సేల్స్ వివరాలను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని నిర్వహకులను ఆదేశించడం జరిగింది. నిబంధనలు అతిక్రమిస్తే ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్, పెట్రోలియం యాక్ట్, జీఎస్టీ యాక్ట్ వంటి చట్టాల కింద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు

## హత్యకు గురైన టిడిపి నాయకుడు శ్రీనివాస కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పుట్ట సుధాకర్



మైదుకూరు, ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర) మైదుకూరు నియోజకవర్గం దువ్వూరు మండలంలోని దాసరి పల్లెలో ఇటీవల హత్యకు గురైన టిడిపి నాయకుడు శ్రీనివాస్ కుటుంబాన్ని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పరామర్శించి శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యాన్ని కలిగించడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీనివాస్ కుటుంబానికి అన్ని విధాలుగా పార్టీ అండగా ఉంటుందని భరోసాని ఇచ్చి శ్రీనివాస్ కుమారునికి ఉద్యోగం కల్పించేందుకు తగిన సహాయం చేస్తానని హామీ ఇచ్చారు, టిడిపి పార్టీ తరపున శ్రీనివాస్ కుటుంబానికి ఇన్సూరెన్స్ బీమా వచ్చే విధంగా పార్టీ కేంద్ర కార్యాలయంలో మాట్లాడి తొందరగా బీమా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# తేగడలో అంబరాన్నంటిన బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చర్ల, ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర): భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని చర్ల మండలంలోని తేగడ గ్రామంలో పార్టీ శ్రేణులు సంబరాలు ఘనంగా నిర్వహించాయి ,గులాబీ జెండాలతో గ్రామం కళకళలాడింది.

?జెండా ఆవిష్కరణ మరియు

?సీనియర్ నాయకులు దగం శ్రీనివాసరావు ముఖ్య నాయకులు మరియు అభిమానుల సమక్షంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని కొనియాడారు,

రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో సగర్వంగా నిలబెట్టిన ఘనత మన నాయకత్వానికే దక్కుతుందన్నారు,యువ నాయకుడు పాకలపాటి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ పార్టీ 26 ఏళ్ల ప్రస్థానంలో సాధించిన విజయాలను వివరించారు,

ఎన్నికలతో సంబంధం లేకుండా ప్రజల సంక్షేమం, తెలంగాణ పునర్నిర్మాణమే లక్ష్యంగా పార్టీ పనిచేస్తుందని పేర్కొన్నారు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీళ్లు, రైతుబంధు, రుణమాఫీ, కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్లు, బతుకమ్మ చీరలు, రంజాన్ కానుక వంటి వినూత్న పథకాలతో బీఆర్ఎస్ చరిత్ర సృష్టించిందని గుర్తు చేశారు,

ఈ కార్యక్రమంలో జమ్ముల మురళి, రామారావు, ఏడుకొండల మురళి, త్రినాథ్ రాజు, రాంప్రసాద్, శ్రీను, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, నరసింహారావు, రామకృష్ణ తదితర పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, గ్రామీణ స్థాయిలో పార్టీ కేడర్‌ను ఉత్సాహపరుస్తూ, గత పదేళ్లలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ వేడుకలు సాగాయి

# చర్ల గడ్డపై గులాబీ జెండా రెపరెపలు

### ఘనంగా బీఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం

### జెండా ఆవిష్కరించిన మండల కన్వీనర్ దొడ్డి తాతారావు



చర్ల, ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర): స్వరాష్ట్ర కాంక్షతో ఆవిర్భవించిన గులాబీ జెండా నేడు తెలంగాణ అభివృద్ధికి చిరునామాగా మారిందని చర్ల బీఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు అన్నారు, సోమవారం చర్ల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు, పార్టీ కార్యాలయం వద్ద మండల కన్వీనర్ దొడ్డి తాతారావు గారు పార్టీ జెండాను ఎగురవేసి వేడుకలను ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రైతు సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని విమర్శించారు, ఏ వర్గానికి న్యాయం జరగడం లేదని, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు,పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలని, తిరిగి కేసీఆర్ ని ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని స్పష్టం చేశారు, ఈ వేడుకల్లో కో కన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్, సీనియర్ నాయకులు గాఁ అజీజ్, పంజా రాజు, గొర్ల రాజబాబు, యడ్ల రామదాసు, మెంతుల నాగరాజు, బుల్లెబ్బాయి, దుబ్బా సమ్మయ్య, తోటపల్లి మాధవరావు,?బీసీ సెల్ గోరింట్ల వెంకటేశ్వరావు,

ఎస్సీ సెల్ కొంభత్తిని రాము,

ఎస్టీ సెల్ సెక్రటరీ కారం కన్నారావు ,?యూత్ ప్రెసిడెంట్ అంబోజి సతీష్,సర్పంచులు బెండబోయిన సుహాసిని, కుంజా కమల, పాసిగంటి సంతోష్‌లతో పాటు ఎన్నమూరి సృజన్, గాదంశెట్టి కిషోర్, కుక్కడపు సాయి, సిద్ధ కిరణ్, మనిగల సాంబ, బెండబోయిన కేశవరావు, చెనుమల్ల వంశీ వంటి అనేకమంది యువ నాయకులు, మహిళలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖేలో ఇండియా 110 మీటర్ల హర్డిల్స్లో మెరిసిన పాల్వంచ విద్యార్థి దత్తు

పాల్వంచ, ఏప్రిల్ 27: ప్రతినిధి (విజన్ ఆంధ్ర,)ఇటీవల ఏప్రిల్ మొదటివారం చత్తీస్ గఢ్ లో జరిగిన ఖేలో ఇండియా గిరిజన క్రీడల్లో తెలంగాణ క్రీడాకారుడు, పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల విద్యార్థి సపావత్ దత్తు సత్తా చాటారు. ఇతను పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో బి ఎ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. 110 మీటర్ల హర్డిల్స్లో ఈనాడు సీఎస్ ఆర్ కార్యక్రమం 'లక్ష్య' అథ్లెట్ సపా వత్ దత్తు రజతంతో మెరిశాడు. దత్తు 16.00 సెకన్ల టైమింగ్తో రెండో స్థానంలో నిలిచాడు. ప్రస్తుతం ఇతను పాల్వంచ లోనూ, హైదరాబాద్ లోనూ కోచ్ ల సమక్షంలో అథ్లెటిక్స్ లో ప్రత్యేక శిక్షణను తీసుకుంటూ, ప్రస్తుతం బి ఎ ప్రథమ సంవత్సరం సెకండ్ సెమిస్టరు ఎండ్ ఎగ్జామినేషన్స్ వ్రాస్తున్నాడు. ఈరోజు కళాశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె మాధవి, కళాశాల హిందీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి అరుణకుమారి, ఫిజికల్ డైరెక్టర్ పొట్లపువ్వు శ్రీనివాస రావు, కళాశాల టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థి సపావత్ దత్తు కు అభినందనలు తెలియచేశారు.

### ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా

# నిజామాబాదు జిల్లా భరోసా సెంటర్ ఆధ్వర్యంలో చైల్డ్ సేఫ్టీ కార్యక్రమం నిర్వహణ

నిజామాబాద్ ఏప్రిల్27:( విజన్ ఆంధ్ర) నిజామాబాదు పోలీస్ కమిషనర్ శ్రీ పి సాయి చైతన్య, ఐపీఎస్. ఆదేశానుసారముగా నిజామాబాద్ భరోసా సెంటర్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా చైల్డ్ సేఫ్టీ అంశంపై బ్రోగాం(పి) సోమవారంగ్రామపంచాయతీ పరిధిలో మరియు డి.ఆర్.డి.ఏ ఐకేపీ మండల సమాఖ్య సమావేశంలో రెండు అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలలో గ్రామ ప్రజలు 90 మంది, డి.ఆర్.డి.ఏ ఐకేపీ మండల సమాఖ్య సమావేశంలో 45 మంది సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్‌పీలు, అంగన్వాడీ టీచర్లు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మహిళల భద్రత, బాలల రక్షణ, లింగ సమానత్వం, పితృస్వామ్యం, జెండర్ బైయాస్, సైబర్ నేరాల నివారణ, బాల్య వివాహాల



నిర్మూలన, భరోసా సెంటర్ సేవలపై అవగాహన కల్పించారు. మహిళలు, బాలికలు తమ హక్కులపై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని, పితృస్వామ్య భావనలు మరియు జెండర్ వివక్షను గుర్తించి ఎదుర్కోవాలని, సైబర్ మోసాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, బాల్య వివాహాల నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బ్రోగాం(పి) కార్పొరేటర్ నరేష్, డి.ఆర్.డి.ఏ ఐకేపీ ఏపీఎం శారద, భరోసా సిబ్బంది డబ్ల్యూఎస్ఐ పుష్పావతి, కో–ఆర్డినేటర్ రోజా, సపోర్ట్ పర్సన్ సవిత, ఏఎన్ఎం మమత పాల్గొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ఇలాంటి అవగాహన కార్యక్రమాలను గ్రామ స్థాయిలో మరింత విస్తరించాలని తెలిపారు.

# ఎరువులు, విత్తన దుకాణాల బంద్

## - కంపెనీల ఏకపక్ష విధానాలకు వ్యతిరేకంగా నిరసన



పినపాక, ఏప్రిల్27(విజన్ ఆంధ్ర):ఎరువులు, విత్తన కంపెనీల ఏకపక్ష విధానాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎరువులు, విత్తనాలు మరియు పురుగు మందుల దుకాణాలను మూసివేయాలని తెలంగాణ రాష్ట్ర ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ పిలుపునిచ్చింది. దీంతో పినపాక మండల వ్యాప్తంగా షాపులు మూతపడ్డాయి ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ ఎరువుల సరఫరా సమయంలో కంపెనీలు అనవసరమైన ఇతర ఉ త్పత్తులను (లింక్డ్ ప్రోడక్ట్స్) డీలర్లపై రుద్దుతున్నాయని, దీనివల్ల డీలర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గోపాలకృష్ణ, అగ్రికల్చర్ ఏవో వెంకటేశ్వర్లకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు దుర్గాప్రసాద్, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# లేనిన్ నగర్ సమస్యలను వెంటనే పరిష్కరించండి!

## ప్రజావాణిలో అధికారులకు సిపిఐ నాయకుడు సదానందం వినతి

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27: (విజన్ ఆంధ్ర): రోడమేస్త్రి డివిజన్ పరిధిలోని లేనిన్ నగర్ 'సి' బ్లాక్ ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, వీధి దీపాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ మండల కోశాధికారి సదానందం డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం మున్సిపల్, వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో ఆయన స్థానికులతో కలిసి అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

**మందుబాబుల అడ్డాగా చౌరస్తా.. భయంలో స్థానికులు**

ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ, లేనిన్ నగర్ 'సి' బ్లాక్ చౌరస్తా వద్ద వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో చీకటిని ఆసరాగా చేసుకుని మందుబాబులు వీరంగం సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చీకటి పడగానే అక్కడ మద్యం తాగి గొడవలకు దిగుతుండటంతో స్థానికులు, ముఖ్యంగా మహిళలు అటువైపు వెళ్లాలంటేనే భయపడుతున్నారని పేర్కొన్నారు. గతంలో ఈ విషయమై అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోవడం దురదృష్టకరమని మండిపడ్డారు. అవాంఛనీయ సంఘటనలు జరగకముందే అధికారులు స్పందించి అక్కడ హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయాలని కోరారు.



**పొంగుతున్న మురుగు.. నరకప్రాయంగా జీవనం**

అదేవిధంగా, 'సి' బ్లాక్ లోని స్ట్రీట్ నెంబర్ 7లో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా తయారైందని వారు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దశాబ్దాల క్రితం వేసిన డ్రైనేజీ పైపులైన్లు ప్రస్తుతం పూడికపోయి నిత్యం మురుగునీరు రోడ్లపై పొంగుతోందని ఫిర్యాదు చేశారు. దీనివల్ల దుర్వాసన వెదజల్లడమే కాకుండా అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పాత పైపులైన్ల స్థానంలో వెంటనే కొత్త డ్రైనేజీ లైన్ వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులతో పాటు స్థానిక నివాసితులు మహబూబ్, రాజు, చిన్నారి, అనిత, విజయ తదితరులు పాల్గొన్నారు. అధికారులు సానుకూలంగా స్పందించి సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# లిఘునంగా శ్రీ బీరప్ప స్వామి కామరాతిదేవి కళ్యాణ మహోత్సవంలి

లికుకునూరుపల్లి, ఏప్రిల్ 27,విజన్ ఆంధ్ర :లి మండల కేంద్రం అయిన కుకునూరు పల్లి గ్రామంలో సోమవారం శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా బీరప్ప గుడిలో పెద్దపట్నం వేసి జరిపారు. ఉదయం బియ్యం, సుంకు, డోలు చప్పుళ్ళ ఒగ్గు కళాకారుల విన్యాసాల మధ్య గ్రామస్తులు ఆలయానికి చేరుకున్నారు. అనంతరం లింగాలకు గంగలో స్నానం చేయించి తీసుకొచ్చారు. మహిళలు బోనాలతో శివశత్తుల పూనకాలు ఒగ్గు కళాకారులు విన్యాసాలను నిర్వహించారు.శ్రీశ్రీ బీరప్ప స్వామి, కామరాతి దేవి కళ్యాణ మహోత్సవంలో కురుమ సంఘం గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఖేలో ఇండియా 110 మీటర్ల హర్డిల్స్ లో మెరిసిన పాల్వంచ విద్యార్థి దత్తు

పాల్వంచ, ఏప్రిల్ 27: ప్రతినిధి (విజన్ ఆంధ్ర,)ఇటీవల ఏప్రిల్ మొదటివారం చత్తీస్ గఢ్ లో జరిగిన ఖేలో ఇండియా గిరిజన క్రీడల్లో తెలంగాణ క్రీడాకారుడు, పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల విద్యార్థి సపావత్ దత్తు సత్తా చాటారు. ఇతను పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో బి ఎ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. 110 మీటర్ల హర్డిల్స్ లో ఈనాడు సీఎస్ ఆర్ కార్యక్రమం 'లక్ష్య' అథ్లెట్ సపా వత్ దత్తు రజతంతో మెరిశాడు. దత్తు 16.00 సెకన్ల టైమింగ్ తో రెండో స్థానంలో నిలిచాడు. ప్రస్తుతం ఇతను పాల్వంచ లోనూ, హైదరాబాద్ లోనూ కోచ్ ల సమక్షంలో అథ్లెటిక్స్ లో ప్రత్యేక శిక్షణను తీసుకుంటూ, ప్రస్తుతం బి ఎ ప్రథమ సంవత్సరం సెకండ్ సెమిస్టర్ ఎండ్ ఎగ్జామినేషన్స్ వ్రాస్తున్నాడు. ఈరోజు కళాశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె మాధవి, కళాశాల హిందీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి



అరుణకుమారి, ఫిజికల్ డైరెక్టర్ పొట్లపువ్వు శ్రీనివాస రావు, కళాశాల టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థి సపావత్ దత్తు కు అభినందనలు తెలియచేశారు.

# రాష్ట్ర చరిత్రలో చిరస్మరణీయులు శ్రీ రాజ వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు

కడప,ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర)శ్రీ రాజ వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో చిరస్మరణీయుడని, ప్రజాహితానికే అంకితమైన ఆయన సుపరిపాలన నేటి తరానికి ఆదర్శనీయం అని డిఆర్వో వెంకటపతి కొనియాడారు.సోమవారం కలెక్టరేట్ లోని సభాభవన్ లో జిల్లా సాంస్కృతిక, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మహనుభావులు శ్రీ రాజ వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్వో) వెంకటపతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటాద్రి నాయుడు తన పాలనలో ప్రజల సంక్షేమం, ధర్మ పరిరక్షణకు విశేష ప్రాధాన్యత ఇచ్చారని, ముఖ్యంగా దేవాలయాల నిర్మాణం, పునర్నిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక విలువలను కాపాడడంతో పాటు సమాజంలో నైతిక పాలనను అందించారన్నారు. పరిపాలనలో క్రమశిక్షణ, న్యాయబద్ధతకు ఆయన ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలను నెలకొల్పేందుకు కఠిన నిర్ణయాలు తీసుకున్న నాయకుడని చెప్పారు. శ్రీ రాజ వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు 1761, ఏప్రిల్ 27వ తేదీన జగ్గ భూపతి, అచ్చమాంబ దంపతులకు జన్మించారు ఆయన సా.శ. 1413 నుండి తీరాంధ్ర దేశంలోని ఒక భాగాన్ని పాలించిన వాసిరెడ్డి వంశానికి చెందినవాడు వెంకటాద్రి నాయుడు. ఈ వంశం వారందరికి చాళుక్య నారాయణ అనే బిరుదును బట్టి వీరు చాళుక్య వంశానికి చెందినవారని చరిత్రకారుల అభిప్రాయం. కృష్ణా మండలంలోని చింతపల్లి వీరి రాజధాని. కమ్మ కులానికి చెందిన వాసిరెడ్డి వంశం వారు తొలుత స్వతంత్రులైనను పిమ్మట గొల్లకొండ నవాబులకు తదుపరి బ్రిటిషు వారికి సామంతులుగా ఉన్నారు.ఆంధ్రదేశ చరిత్రలో ప్రజాహిత పరిపాలనకు మారుపేరుగా నిలిచిన గొప్ప పాలకుడని కొనియాడారు. తన పాలనలో ప్రజల సంక్షేమం, శాంతి భద్రతలకు అత్యంత ప్రాధాన్యత



ఇచ్చి, విశాలమైన ప్రాంతాన్ని సమర్థవంతంగా పరిపాలించిన దూరదృష్టి గల నాయకుడన్నారు. అందుకు ప్రత్యక్ష నిదర్శనం.. అమరావతి నగర నిర్మాణం, అభివృద్ధే అన్నారు.

అమరావతి పట్టణ నిర్మాణం ఆయన పరిపాలనా ప్రతిభకు నిదర్శనమని, ఆధునిక నగర రూపకల్పనలో కూడా ఆయన ముందుచూపు స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. దేవాలయాల నిర్మాణం, పునరుద్ధరణ ద్వారా ధార్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటంలో ఆయన పాత్ర అపారమని అన్నారు. ముఖ్యంగా అమరేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని వివరించారు.కృష్ణా జిల్లా ప్రాంతమందు 108 దేవాలయాలు కట్టించాడు. 1807-వీటిలో అమరావతి, చేబ్రోలు, పొన్నూరు, మంగళగిరి ముఖ్యమైనవి. అమరావతి లోని అమరేశ్వర దేవాలయం పునర్నించి దేవాలయానికి పెక్కు హంగులు చేసి తొమ్మిదిమంది అర్చకులను నియమించి ఒక్కొక్కరికి 12 ఎకరాలు భూమి ఇచ్చాడు. 09లో మంగళగిరి నరసింహ స్వామి దేవాలయానికి 11 అంతస్తుల గాలి గోపురాన్ని నిర్మించాడు. ఇది 15 మీటర్లు (49 అడుగులు) వెడల్పు, 46.7 మీటర్లు (153 అడుగులు) ఎత్తు కలిగి

## వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతి కార్యక్రమంలో ఇన్చార్జ్ డిఆర్వో వెంకటపతి

దేశంలో ఉన్న రాజ గోపురాలలో ద్వితీయ స్థానంలో ఉంది.1803 లో బాపట్ల లోనిభావన్నారాయణ స్వామి చతుర్ముఖాలయం ఆలయానికి భూదానం చేసాడు. చేబ్రోలులో నిర్మించాడు. గుంటూరు రామచంద్ర అగ్రహారంలోని మల్లీశ్వరస్వామికి భూదానం చేసినట్లు 1193 ఫసలిలో ఉందన్నారు.అలాగే, పిండారీ దండులను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు రక్షణ కల్పించిన ధైర్యవంతుడని, పరిపాలనలో క్రమశిక్షణకు ప్రాముఖ్యత ఇచ్చిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన చేపట్టిన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.వెంకటాద్రి నాయుడు తన శేషజీవితం అమరేశ్వరుని పాదాలకాడ గడిపారని.ఆయన 1817, ఆగష్టు 17 న మరణించినట్లు చరిత్ర రికార్డులు చెబుతున్నాయన్నారు. ఇలాంటి మహనీయుల జీవితాలను నేటి తరాలకు పరిచయం చేయడం అవసరమని, వారి స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముందుగా జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్వో) వెంకటపతి తోపాటు పలువురు అధికారులు శ్రీ వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జీవిత విశేషాలను వివరిస్తూ ప్రసంగాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు శాంతమ్మ, శివరామిరెడ్డి, జాన్ ఇర్విన్, జెడ్పి సీఈవో రామచంద్రారెడ్డి, డిఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, స్టెప్ మేనేజర్ సుబ్బారాయుడు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువత తదితరులు హాజరయ్యారు.

## బెల్లంపల్లిలో ఎస్సీ కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు 30న ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో




బెల్లంపల్లి, ఏప్రిల్ 27 విజన్ఆంధ్ర : ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి రుణాల మంజూరుకు సంబంధించి ఈ నెల 30న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు బెల్లంపల్లి మునిసిపల్ కమిషనర్ సంపత్ తెలిపారు. ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో ఈ ఇంటర్వ్యూలు జరుగుతాయని ఆయన వెల్లడించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ఎస్సీ నిరుద్యోగ యువతీ యువకులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. ఆయా బ్యాంకుల మేనేజర్లు అభ్యర్థులను ఇంటర్వ్యూ చేసి అర్హులైన వారికి ఎంపిక చేస్తారని తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు సంబంధిత సర్టిఫికేట్ల అసలు ప్రతులు, జిరాక్స్ కాపీలు, ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో సమయానికి రావాలని సూచించారు. ఈ అవకాశాన్ని దరఖాస్తు చేసుకున్న యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సంపత్ విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

బోధన్, ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర) : బోధన్ లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ బోధన్ నియోజకవర్గ నాయకులు గంగారెడ్డి,మండల అధ్యక్షుడు సంజీవ్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగరవేశారు. బిఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి పూలమాలలు వేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ముషీర్ బాబా, అశోక్ రెడ్డి, మోబీన్, బోధన్ మండల సర్పంచులు, ఉప సర్పంచులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోడూరు గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

చౌటకూర్ ఏప్రిల్ 27( విజన్ ఆంధ్ర) :-పుల్కల్ మండలం కోడూరు గ్రామంలో సోమవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం జరిగింది. వ్యవసాయ శాఖ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు సమావేశంలో పాల్గొని రైతులకు పలు విలువైన సూచనలు చేశారు.శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, యూరియా వాడకాన్ని తగ్గించుకోవాలని, సిఫార్సు చేసిన మేరకు మాత్రమే ఉపయోగించాలని సూచించారు. అధిక రసాయనాల వాడకాన్ని పరిమితం చేయాలని, పంట మార్పిడి పాటించాలని, గిరాకీ ఉన్న వరి రకాలను సాగు చేయాలని, సేంద్రీయ వ్యవసాయం వైపు మళ్లాలని రైతులకు తెలిపారు.
ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకటేష్, వైపీ-1 కె. ఆకాష్, ఏవో చైతన్య, సర్పంచ్ ఏ. మల్లేశం, ఏవో ఆసియా బేగం తదితరులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# మల్హర్ లో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

మల్హర్, ఏప్రిల్ 27 విజన్ ఆంధ్ర మలహర్ రావు మండల కేంద్రంలోని స్థానిక బస్ స్టాండ్ వద్ద సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం ఉద్భవించిన గులాబీ జెండా నేడు అభివృద్ధికి చిరునామాగా మారిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో రైతు సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులతో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ముఖ్యమంత్రి స్థాయి నుండి క్షేత్రస్థాయి వరకు అవినీతి పెరిగిపోయిందని, మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుల అంతర్గత కలహాలు, ఒకరిపై ఒకరు చేసుకుంటున్న విమర్శలే దానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. రాబోయే 2028 ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభంజనం ఖాయమని, మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధుకర్ గారిని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారిని గెలిపించుకోవడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ప్రజల్లో బిఆర్ఎస్ పట్ల ఉన్న ఆదరణ తగ్గలేదని, కార్యకర్తలందరూ ఐక్యంగా ఉండి ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు జాగరీ హరీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు మధుసూదన్ రావు, మాజీ ఎంపీటీసీ రావుల కల్పన మొగిలి, దేవర్నేని రాజేశ్వరరావు, బూడిద మల్లేష్, మేనం రాకేశ్,ఇనుముల సతీష్, రామిడీగట్టయ్య, ఆర్నీ సత్యనారాయణ, మంథని సమ్మయ్య,ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మహిళలు యువత,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి



# షాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

### - పాల్గొన్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

షాబాద్, ఏప్రిల్ 27(విజన్ ఆంధ్ర) షాబాద్ మండలంలో పేదల సొంతింటి కలను నిజం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారు చాకలి చంద్రయ్య ఇళ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇప్పటికే పలుచోట్ల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తున్నామని, మిగిలిన వారందరికీ కూడా దశలవారీగా ఇళ్లు కల్పిస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల జీవన స్థాయిలో మార్పు తీసుకురావడమే కాకుండా, వారికి భద్రమైన నివాసాన్ని కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని తెలిపారు.



కార్యక్రమంలో గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, షాబాద్ సర్పంచ్ గుండాల అశోక్, ఉప సర్పంచ్ దండు రాహుల్,వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# చేయి చేయి కలిపి.. గ్రేటర్ గెలుపు వైపు!

### - గాజులరామారం, మహాదేవపురం కాంగ్రెస్ శ్రేణుల ఐక్య గర్జన

### - అభ్యర్థి ఎవరైనా.. గెలుపే లక్ష్యంగా నేతల నిర్ణయం

గాజులరామారం, ఏప్రిల్ 27: (విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల నగారా మోగకముందే గాజులరామారం సర్కిల్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమరశంఖం పూరించాయి. పార్టీ బలోపేతమే లక్ష్యంగా గాజులరామారం, మహాదేవపురం డివిజన్ల ముఖ్య నాయకులు భారీ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ భేటీ నియోజకవర్గ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

**విభేదాలు వీడి.. విజయమే ధ్యేయంగా:**

మున్సిపల్ బరిలో పార్టీ తరపున నిలబడే అభ్యర్థి ఎవరన్నది ముఖ్యం కాదని, కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడమే తమ ప్రథమ కర్తవ్యమని నేతలు ఈ సందర్భంగా ప్రకటించారు. రెండు డివిజన్లలోని ప్రతి గల్లీలో పార్టీ జెండా రెపరెపలాడేలా, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించారు. అభ్యర్థి ఎంపికపై అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామని, గెలుపు కోసం అంతా సైనికుల్లా పనిచేస్తామని నేతలు ఏకతాటిపై నిర్ణయం తీసుకున్నారు.

**తరలివచ్చిన నాయకగణం:**

ఈ సమర సన్నాహకంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు



కూన శ్రీనివాస్ గౌడ్, ఇంద్రసేనారెడ్డి, పిసిసి మాజీ కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి, సిహెచ్ బుచ్చిరెడ్డి తదితర సీనియర్ నాయకులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.
కార్యక్రమంలో రషీద్ బేగ్, దంపనబోయిన శ్రీనివాస్, దేగల సతీష్, యాము సాగర్, దుగ్యాల ప్రసాద్, ఎండి తౌఫిక్, డాన్ శ్రీను, లక్ష్మీనారాయణ రెడ్డి, నరేందర్ రెడ్డి, జహంగీర్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు. నేతల మధ్య కనిపించిన ఈ అపూర్వ ఐక్యత పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

## చిల్వేర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎంను తొలగించాలని **ప్రజావాణిలో దరఖాస్తు**



### మెదక్ అడిషనల్ కలెక్టర్ నగేష్‌కు ఫిర్యాదు

ఆందోల్ ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని చిల్వేర్ గ్రామంలో ఉన్న జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న హెచ్ఎంను తొలగించాలని సోమవారం ప్రజావాణిలో భాగంగా గ్రామస్తులు అందరూ కలిసి మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్‌కు వినతిపత్రం ద్వారా అందజేశారు. పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న హెచ్ఎం పాఠశాలకు వచ్చే నిధులన్నీ దుర్వినం చేస్తున్నట్లు వినతి పత్రం ద్వారా ఆయనకు సమర్పించారు. అనంతరం మెదక్ అడిషనల్ కలెక్టర్ నగేష్ ఆయన మాట్లాడుతూ వారి సమస్య వెంటనే పరిష్కరించే దిశగా చేస్తానని డి ఇ ఓ దృష్టికి తీసుకు వెళ్తామని సూచించినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ యువకులు కే నరసింహ గౌడ్, ప్రకాష్ , ప్రవీణ్ దుర్గేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు.



ఆందోల్ ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల కేంద్రంలో వెలసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆదివారం స్వామివారికి ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ధర్మకర్త కంచరి నర్సింలు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. ఈసందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో భజన కార్యక్రమాలు ఘనంగా జరిపారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మమతా బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

దౌల్తాబాద్ ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దౌల్తాబాద్ మండలం ఎల్ జీ తండా లో మాజీ సర్పంచ్ పాండునాయక్ కార్యకర్తలతో పార్టీ జెండా ఎగరవేశారు. గోకఫసాల్ వాద్‌లో ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తల అధ్వర్యంలో తెలంగాణలో ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమములో బి ఆర్ ఎస్ మాజీ ఎంపీ టీ సీ కేశవ్ రెడ్డి. మల్లేష్ యాదవ్. డి వెంకటయ్య టి అప్పిరాజు బి వెంకటరెడ్డి. టి కాశప్ప గోవిందు. టి భీములు సైదలప్ప పునా అశోక్. మల్లేష్. బాల్‌రాజ్ . నర్సప్ప. సాయప్ప .జర్జప్ప. అరవింద్. శ్యాంసన్ ముక్తార్ అలీ. బిర్రి అనంతప్ప సందప్ప. రాములు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సింగరేణి ఆసుపత్రిలో సమస్యల మయం

### - దయనీయ స్థితిలో హాస్పిటల్ సేవలు



బెల్లంపల్లి ఏప్రిల్ 27 విజన్ ఆంధ్ర : సింగరేణి కార్మిక బాట కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిని టీఎన్‌టీయూసీ నాయకులు సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు, రోగులు--కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. మనీ రామ్ సింగ్ మాట్లాడుతూ, ఆసుపత్రి పునరుద్ధరణపై పలుమార్లు హామీలు ఇచ్చినా అమలు లేకపోవడంతో పరిస్థితి రోజురోజుకు దిగజారుతోందని విమర్శించారు. ఉన్నతాధికారుల సందర్శనలు జరిగినప్పటికీ సమస్యలు యథాతథంగానే ఉన్నాయని పేర్కొన్నారు. వేసవికాలంలో ఆసుపత్రిలో తీవ్ర మంచినీటి కొరత నెలకొనడం గమనార్హం. చెడిపోయిన సబ్‌మర్సిబుల్ మోటార్‌ను తాత్కాలికంగా మరమ్మతులు చేసి నడుపుతున్నారని, శాశ్వత పరిష్కారంలో యాజమాన్యం విఫలమైందని ఆరోపించారు. ఈ విషయాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లగా, త్వరలో కొత్త మోటార్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.
అలాగే డిజిటల్ ఎక్స్‌రే యంత్రం పనిచేయకపోవడంతో రోగుల నిర్ధారణలో తీవ్ర అంతరాయం ఏర్పడుతోందన్నారు. పలుమార్లు అధికారులకు తెలియజేసినా స్పందన లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు మెడికల్ బోర్డు కోసం దరఖాస్తులు చేసుకున్నప్పటికీ నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉంచుతున్నారని తెలిపారు. ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఆలస్యం చేయడం వల్ల కార్మికులు మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇక గృహ వసతి సమస్య కూడా తీవ్రంగా ఉందన్నారు. క్వార్టర్లు లేకపోవడంతో కార్మికులు అధిక అద్దెలు చెల్లిస్తూ ఆర్థిక భారాన్ని భరిస్తుండగా, స్టేషన్ రోడ్ కాలనీలో హక్కుదారులు కాని వారు అక్రమంగా నివసిస్తున్నారని ఆరోపించారు. దీంతో అసలు అర్హులైన కార్మికులు ఇళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యలన్నింటిపై సి.ఎం.ఓ, జి.ఎం, మెడికల్ సూపరింటెండెంట్‌లు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని టీఎన్‌టీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి. మనీ రామ్ సింగ్‌తో పాటు బొల్లు మల్లయ్య, గజ్జి దర్గయ్య, గైని తిరుపతి, కొత్తూరి నారాయణ, జి. కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బీఆర్ఎస్ 26వ ఆవిర్భావ వేడుకలు

యాదాద్రి ఏప్రిల్ 27 వలిగొండ (విజన్ ఆంధ్ర) మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలు నినాదాలు చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో అమలు చేసిన పథకాలను గుర్తుచేశారు. రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మిషన్ భగీరథ, కాళేశ్వరం వంటి పథకాల ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమైందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలు రాష్ట్రాన్ని ముందుకు నడిపించాయని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అదే సంకల్పంతో పార్టీని బలోపేతం చేస్తూ ప్రజలకు సేవ చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ శ్రీ మత్స్యగిరి గుట్ట



మాజీ చైర్మన్ మద్దసాని కిరణ్ రెడ్డి టేకులసోమారం సర్పంచ్ పడమటి మమతా నరేందర్ రెడ్డి ఐటిపాముల ప్రభాకర్ ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మార్కెట్ యార్డ్ నందు

# రైతులు మార్కెట్ యార్డులో ఆవేదన వ్యక్తం

బూర్గంపాడు మండల ప్రతినిధి ఏప్రిల్ 27 విజన్ ఆంధ్ర : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మార్కెట్ యార్డ్ నందు రైతు కన్నీరు మున్నీరు పెడుతున్న పరిస్థితి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పండించిన వరి ధాన్యాన్ని కొనే పరిస్థితి లేక రైతులు మార్కెట్ యార్డులో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో యాడ్ ని సందర్శించిన సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రైతు యాసంగి పంట పండించి మార్కెట్ యార్డులో పొలాలలో ధాన్యాన్ని ఆరబోసి కొనేవాళ్ళ లేక దిక్కు దోషిని స్థితిలో ఎదురుచూస్తున్న పరిస్థితి ఉంది. ప్రభుత్వం అనేక నిబంధనలు పెట్టి రైతుని వరి ధాన్యం మళ్ళీ పంట వేయకుండా చేయాలనే యొక్క కుట్రతో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని అన్నారు. అంతేకాదు దళారి చేతిలో దారుణంగా మోసపోతున్న రైతులు ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల దళారులకు దారుణంగా అమ్ముకుంటున్న రైతులు కాటా 72 కేజీలు ధాన్యం వచ్చింది1200 కు అమ్ముతున్నా పరిస్థితి దళారులకు ఆరిన ధాన్యం 1390 కి అమ్ముకుంటున్న పరిస్థితి కానీ
ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో కొనే పరిస్థితి లేకుండా ఉందని రైతులు అకాల వర్షాలు వస్తాయేమో అని భయంతో వచ్చిన మట్టికే సాలు అని దళారులకు దారుణంగా అమ్ముకుంటున్న పరిస్థితి



వీటికి తోడు టోకెన్ నెంబర్. ఆధార్ కార్డు జిరాక్స్. భూమి పట్టా పాసు బుక్కు. బ్యాంకు పాస్ బుక్. ఆధార్ కార్డు లింక్ అయిన ఫోన్ నెంబర్. సాగు ధృవీకరణ పత్రము.
ఇవన్నీ రైతుకి భారమే నా పరిస్థితి ఇవన్నీ ఉంటేనే... మీ ధాన్యం కొనుగోలు అవుతుందని ప్రభుత్వం హెచ్చరికలకు రైతులు బెంబేలెత్తిన పరిస్థితి, వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని రైతులని ఆదుకోవాలని లేనిపక్షంలో రైతులు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేయాల్సి వస్తుందని రైతులకు ప్రాణ నష్టం జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు భయ్యా రాము సోమయ్య కృష్ణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## సంతకాల సేకరణతో 'గో ఆరాధన ఉద్యమం' ఉధృతం.. గో రక్షణే ధ్యేయం

**- మర్పల్లి తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేసిన బిజెపి నాయకులు**

మర్పల్లి, ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర):గోవులను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, గోరక్షణ సమ్మాన్ సాధనే లక్ష్యంగా 'గో ఆరాధన ఉద్యమం' నిర్వహిస్తున్నట్లు బిజెపి నాయకులు తెలిపారు. సోమవారం మర్పల్లి మండల కేంద్రంలో వివిధ గ్రామాల ప్రజల నుండి సేకరించిన సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని మండల తహసీల్దార్ పురుషోత్తం కు అందజేశారు. గోవుల ప్రాముఖ్యతను గుర్తిస్తూ గోరక్షణ కోసం కఠిన చట్టాలు అమలు చేయాలని కోరుతూ ప్రధాన మంత్రి, రాష్ట్రపతి, ముఖ్యమంత్రి మరియు గవర్నర్లకు పంపాల్సిన వినతిపత్రాన్ని స్థానిక రెవెన్యూ అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకుడు మల్లేష్ యాదవ్, మాట్లాడుతూ.. గోవు భారతీయ సంస్కృతికి ప్రతీక అని, గో సంరక్షణ కోసం ప్రతి గ్రామంలో చైతన్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివ శంకర్ గౌడ్, ఉప సర్పంచ్ శేఖర్, రఘుపతి రెడ్డి, బిజెవైఎం అధ్యక్షుడు మధుకర్, రాజేష్, గిరి, మధుకర్ రెడ్డి మరియు అధిక సంఖ్యలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు



జన్నారం, ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్ర) : వాసవి మాత జయంతి వేడుకలను ఆర్య వైశ్యులు ఘనంగా జరుపుకున్నారు. ఆర్యవైశ్యుల కుల దైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతిని పుర స్కరించుకుని ఆదివారంరోజున ఆర్యవైశ్య సంఘం నాయకులు మండల కేంద్రంలోని శ్రీ అభయాంజనే య సహిత మహాలక్ష్మి దేవాలయంలో వాసవి మాత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పురో హితులు గుండి గణేష్ శర్మ ఆధ్వర్యంలో అ మ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అర్చనలు, అభిషే కాలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. . ఈ కార్యక్రమంలో పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్,ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు జక్కు భూమేష్, సెక్రెటరీ గోపాలకృష్ణ,వర్తక సంఘం అధ్యక్షుడు వోజ్జల వామన్, ప్రధాన కార్యదర్శి జ క్కు రమేష్ కోశాధికారి కొమరవెల్లి శివరామకృష్ణ, మహాలక్ష్మి ఆలయ కమిటీ అధ్యక్షుడు జక్కు సత్త య్య,నాయకులు గుండ లచ్చన్న, గుండ సుధాక ర్,కొమురవెల్లి లచ్చన్న, పద్మ నారాయణ గోలిచం దు,అక్కెనపల్లి శ్రీను,నాగేష్, శ్రీహరి, వెంకటేష్, ఆ ర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

# ఉద్యమ పోరాటాలతో... దివ్యాంగుల హక్కులను సాధించుకుందాం

**పెన్షన్ పెంపు, నూతన పెన్షన్లు, అంతోదయ కార్డులు, బ్యాక్ లాక్ పోస్టులు, ఉప పరికరాలు సమస్యలపై గళం**

**ఈనెల 28న షాద్ నగర్ మినీ ఫంక్షన్ హాల్ లో "దివ్యాంగుల సమావేశం" ఏర్పాటు**

**ముఖ్యఅతిథిగా హాజరుకానున్న సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య**

**ఎన్పిఆర్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి వెల్లడి...**



షాద్ నగర్ , విజన్ ఆంధ్ర ఏప్రిల్ 27:దివ్యాంగులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని, కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని నిర్లక్ష్యం చేస్తున్నాయని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న ఆరోపించారు. ఈ నేపథ్యంలో దివ్యాంగుల సమస్యలపై సమగ్ర చర్చ కోసం ఏప్రిల్ 28న ఉదయం 9 గంటలకు షాద్‌నగర్ యూనివర్సల్ మినీ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎన్పిఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....షాద్‌నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా దివ్యాంగుల సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రతి దివ్యాంగుడు, వారి కుటుంబ సభ్యులు, హక్కుల కోసం కృషి చేసే ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా దివ్యాంగులకు రూ. 6000 పెన్షన్ హామీని అమలు చేయాలని, అర్హులైన వారికి అంత్యోదయ కార్డులు మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న నూతన పెన్షన్లు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగాల్లో బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయడం, అవసరమైన ఉప పరికరాలను అందించడం వంటి కీలక అంశాలపై చర్చించి, దశలవారీగా పోరాటాలకు కార్యాచరణ రూపొందించనున్నట్లు వెల్లడించారు. దివ్యాంగుల హక్కుల సాధన కోసం ఐక్యంగా నిలబడి, తమ స్వరాన్ని బలంగా వినిపించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. హక్కులు అడిగితే రావు... పోరాడితేనే సాధ్యమవుతాయని స్పష్టం చేస్తూ, అందరూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు.

# జగద్గిరిగుట్టలో మిన్నంటిన బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

**- వాడవాడలా గులాబీ జెండా ఆవిష్కరించిన మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్**

**- బిఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం: జగన్ ధీమా**



జగద్గిరిగుట్ట, ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో కీలక పాత్ర పోషించి, నేడు భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్)గా రూపాంతరం చెంది 26 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్ వ్యాప్తంగా ఆవిర్భావ వేడుకలు అంబరాన్నంటాయి. డివిజన్ పరిధిలోని అన్ని బస్తీలలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ముఖ్యఅతిథిగా పాల్గొని, పార్టీ జెండాను ఎగురవేశారు.

**అభివృద్ధికి చిరునామా బిఆర్ఎస్:**

ఈ సందర్భంగా కొలుకుల జగన్ మాట్లాడుతూ.. ఉద్యమ పార్టీగా ప్రస్థానాన్ని ప్రారంభించిన నాటి టీఆర్ఎస్, నేడు బీఆర్ఎస్‌గా మారి తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు, పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిందని కొనియాడారు. కేసీఆర్ నాయకత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని, అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాలను అటకెక్కించి ప్రజలను వంచిస్తోందని ఆరోపించారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి ఒక్క బిఆర్ఎస్‌తోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో మళ్ళీ గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు: డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, కొలుకుల జైహింద్, వేణు యాదవ్, మల్లారెడ్డి, ఆజాం, హనుమంతు, యాదగిరి, దాసు, విట్టల్ ముదిరాజ్, సాజిద్, నాని, బ్రహ్మచారి, మనోజ్, ప్రభాకర్, ఇంద్ర గౌడ్, జ్యోతి, రాయి విగ్నేష్, మెట్ల శీను, నరసయ్య, ముంతాజ్, పాపిరెడ్డి, గోపాల్, బసవేశ్వర, మహేందర్, ఖయ్యూం తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జోర్ధార్‌గా కొనసాగిన శ్రీ నిమిషంభ దేవి జన్మదిన ఉత్సవాలు



బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి.) ఏప్రిల్ 27:

"అలకొండ పురి రమ్య నగై: నవబి రావృతా ! తత్రేషా తు మహాదేవి నిమిషాంబా ప్రతి ష్ఠితా : !! (తొమ్మిది ఏతైనా నల్ల రాళ్ల కొండల చేత చుట్టబడి ఉన్న అందమైన అల్లకుండ,వల్లకొండ, ఏ బాల్కొండ అనే గ్రామంలో మహా శక్తి అయిన శ్రీ నిమిషంబ దేవత పూర్వములోనే ప్రతిష్టించ బడినది) ఆదివారశీ శ్రీ నిమిషంభ దేవి జన్మదిన సందర్భంగా శ్రీ నిమిషంబ దేవి ఆలయంలో ఉదయం అమ్మవారికి అభిషేకం, గణపతి, చండి, రుద్ర హోమాలు జరిగాయి. అనంతరం ఆదిలాబాద్, నిజామాబాదు, నిర్మల్, జగిత్యాల, హైదరాబాద్ నుండి మహిళా మణులు హాజరై అమ్మ వారికీ ఒడి బియ్యాలు సమర్పించారు, అనంతరం ఆలయం ద్వారా అన్నదానం కార్యక్రమం జరిగింది. జన్మదిన సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు కానుకలు సమర్పించు కున్నారు. ధనలకొట నర్సయ్య వర్మ విజయలక్ష్మి, గోత్రం : మైత్రేయ ఋషి మెట్పల్లి వాస్తవ్యులు ఆర్థిక సహాయం తో అన్నదానం జరిగింది. ఇది ఇలా ఉండగా అన్న దానం మహా దానం,నిత్యం చేస్తే పుణ్యఫలం, అన్నం లేనివారికి, దానం చేయడం మానవ ధర్మం, అని ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయడం నిత్యం దేవుని సేవించడం ఒకటే అని ఆలయ సేవకులు బి. ఆర్. నర్సింగ్ రావు ఈ సందర్భంగా భక్తులకు వివరించారు. మానవ జన్మ నెత్తి ఎంత సశీపాధించా వనేది కాదని శ్రీ నిమిషంబ దేవికి ఏం చేశావ నేది ముఖ్యమని, అలాగే సమాజం నీకేశీ ఇచ్చిందని కాదు, సమాజా నికి నీవేం చేశావానేది ముఖ్యం మని అయన భక్తులకు వివరించారు.

**భక్తులకు విజ్ఞప్తి**

జూన్ నెల 2026,టోకెన్ నం (76) మొదటి శుక్రవారం నుండి డిసెంబర్ 2026 నెల టోకెన్ నం (82) వరకు ప్రతి నెల మొదటి శుక్రవారాల్లో అన్నదానం చేయాలనుకునే కుటుంబాలు తమ కుటుంబ పేర్లు, గోత్రాలు మరియు కుటుంబ సమూహక గ్రూప్ ఫోటోలతో 9666759297 నంబర్‌కు ఫోన్ చేసి టోకెన్ నంబర్ పొందాలని ఆలయ సేవకులు కోరుచున్నారు.

**ఈ క్షేత్రానికి ఏలా చేరుకోవాలి**

నిజామాబాద్ జిల్లా బాల్కొండలో కొలువై ఉన్న శ్రీ నామిషంభ దేవి హైదరాబాద్ పట్టణానికి 200 కిలోమీటర్ దూరంలో హైదరా బాద్ – నాగపూర్ జాతీయ రహదారి పై బాల్కొండ ఉంది. అతి సమీ పంలో ఆసియ ఖండం లో నే వెడల్పు అయినా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ 8 కి.మీ. దూరంలో కలదు. పవిత్ర శక్తి పీఠాలలో ఉత్తమ మైన శక్తి స్వరూపిణి అయిన శ్రీ నిమిషంబ దేవి అమ్మ వారిని దర్శించుకుని జీవన ముక్తి పోదాలని అసిసద్దామా ....మరి.

# టేకులపల్లిలో జనాభా గణన రెండో విడత శిక్షణ ప్రారంభం

టేకులపల్లి, విజన్ ఆంధ్ర ఏప్రిల్ 27:2027 జనాభా గణన కార్యక్రమంలో భాగంగా టేకులపల్లి మండలంలో ఎంపికైన సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లకు రెండో విడత శిక్షణా కార్యక్రమం సోమవారం ముత్యాలంపాడు క్రాస్ రోడ్డులోని రైతు వేదికలో ఘనంగా ప్రారంభమైంది.మండల వ్యాప్తంగా మొత్తం 98 మందిని ఈ గణన ప్రక్రియ కోసం ఎంపిక చేయగా, మొదటి విడతలో ఇప్పటికే 49 మందికి శిక్షణ పూర్తి చేశారు. మిగిలిన 49 మందికి ఏప్రిల్ 27, 28, 29 తేదీలలో మూడు రోజుల పాటు శిక్షణ అందించనున్నారు.ఈ శిక్షణా శిబిరాన్ని టేకులపల్లి తహసీల్దార్ ఎల్. వీరభద్రం ప్రారంభించి, శిక్షణ పొందుతున్న సిబ్బందికి అవసరమైన కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనాభా గణన దేశ అభివృద్ధికి పునాది వంటిదని, ఇందులో పాల్గొనే ప్రతి సూపర్వైజర్, ఎన్యుమరేటర్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో వివరాల సేకరణలో తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజల



నుంచి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించడం అత్యంత ముఖ్యమని అన్నారు.ఫీల్డ్ ట్రైనర్లు బాబూరావు, శాస్త్రి శిక్షకులుగా వ్యవహరిస్తూ, గణన ప్రక్రియలో అనుసరించాల్సిన విధానాలు, సాంకేతిక అంశాలపై అభ్యర్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, శిక్షణ పొందుతున్న సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.



# దళారులను నమ్మి మోసపోవద్దు

**- ప్రభుత్వ కేంద్రాల్లోనే మొక్కజొన్న విక్రయించాలి**

**- క్వింటాలుకు రూ. 2400 మద్దతు ధర**

**- మర్పల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి**

మర్పల్లి, ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర):రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకోసం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, రవీందర్, అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయ ఆవరణలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆయన ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను ప్రైవేట్ వ్యక్తులకు అమ్మి నష్టపోవద్దనే ఉద్దేశంతో ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఎకరాకు 26 క్వింటాళ్ల చొప్పున, క్వింటాలుకు రూ. 2400 మద్దతు ధర చెల్లిస్తుందని వెల్లడించారు. రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆయన రైతులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కోమ్శెట్పల్లి సర్పంచ్ రఫీ, సిరిపురం ఉప సర్పంచ్ రత్నం, కాంగ్రెస్ నాయకులు శంకరయ్య గౌడ్, అనంతరెడ్డి, గౌస్, నరసింహులు యాదవ్, ప్రభాకర్ రెడ్డి, సలీం, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, మార్క్ ఫెడ్ అధికారులు మరియు మండల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నల్లబెల్లి,ఏప్రిల్ 27(విజన్ ఆంధ్ర):బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై శ్రేణులు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ డాక్టర్ బానోతు సారంగపాణి పార్టీ జెండాని ఆవిష్కరించారు. అనంతరం పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... ఈ ఆవిర్భావ వేడుక కేవలం ఒక ఉత్సవంలా కాకుండా, క్షేత్రస్థాయిలో పార్టీకి ఉన్న తిరుగులేని పట్టును ప్రదర్శించేలా సాగిందన్నారు. మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు,యువజన విభాగం ఈ కార్యక్రమంలో పోటాపోటీగా పాల్గొని, బిఆర్ఎస్ పార్టీ ఇప్పటికీ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిందన్నారు.ముఖ్యంగా నర్సంపేట గడ్డపై పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన అభివృద్ధిని, కార్యకర్తలకు ఆయన అండగా నిలిచే తీరును ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు. కార్యకర్తలే పార్టీకి కొండంత అండ అని, రాబోయే రోజుల్లో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని శ్రేణులతో కలిసి ప్రతినబూనారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, బిఆర్ఎస్ మండల



పార్టీ నాయకులు పాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్ , మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి,క్లస్టర్ ఇంచార్జిలు ఇంగ్లీ శివాజీ, మామిళ్ళ మోహన్ రెడ్డి, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్ తో పాటు అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,పలు గ్రామాల బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర చరిత్రలో చిరస్మరణీయులు శ్రీ రాజ వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు

**- వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతి కార్యక్రమంలో ఇన్చార్జ్ డిఆర్వో వెంకటపతి**

కడప,ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర)శ్రీ రాజ వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో చిరస్మరణీయుడని, ప్రజాహితానికే అంకితమైన ఆయన సుపరిపాలన నేటి తరానికి ఆదర్శనీయం అని డిఆర్వో వెంకటపతి కొనియాడారు.సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్‌లో జిల్లా సాంస్కృతిక, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మహనుభావులు శ్రీ రాజ వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్వో) వెంకటపతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటాద్రి నాయుడు తన పాలనలో ప్రజల సంక్షేమం, ధర్మ పరిరక్షణకు విశేష ప్రాధాన్యత ఇచ్చారని, ముఖ్యంగా దేవాలయాల నిర్మాణం, పునర్నిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక విలువలను కాపాడడంతో పాటు సమాజంలో నైతిక పాలనను అందించారన్నారు. పరిపాలనలో క్రమశిక్షణ, న్యాయబద్ధతకు ఆయన ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలను నెలకొల్పేందుకు కఠిన నిర్ణయాలు తీసుకున్న నాయకుడని చెప్పారు. శ్రీ రాజ వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు 1761, ఏప్రిల్ 27వ తేదీన జగ్గ భూపతి, అచ్చమాంబ దంపతులకు జన్మించారు ఆయన సా.శ. 1413 నుండి తీరాంధ్ర దేశంలోని ఒక భాగాన్ని పాలించిన వాసిరెడ్డి వంశానికు చెందినవాడు వెంకటాద్రి నాయుడు. ఈ వంశం వారందరికి చాళుక్య నారాయణ అనే బిరుదును బట్టి వీరు చాళుక్య వంశానికి చెందినవారని చరిత్రకారుల అభిప్రాయం. కృష్ణా మండలంలోని చింతపల్లి వీరి రాజధాని. కమ్మ కులానికి చెందిన వాసిరెడ్డి వంశం వారు తొలుత స్వతంత్రులైనను పిమ్మట గొల్లకొండ నవాబులకు తదుపరి బ్రిటిష



వారికి సామంతులుగా ఉన్నారు. ఆంధ్రదేశ చరిత్రలో ప్రజాహిత పరిపాలనకు మారుపేరుగా నిలిచిన గొప్ప పాలకుడని కొనియాడారు. తన పాలనలో ప్రజల సంక్షేమం, శాంతి భద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, విశాలమైన ప్రాంతాన్ని సమర్థవంతంగా పరిపాలించిన దూరదృష్టి గల నాయకుడన్నారు. అందుకు ప్రత్యక్ష నిదర్శనం.. అమరావతి నగర నిర్మాణం, అభివృద్దే అన్నారు. అమరావతి పట్టణ నిర్మాణం ఆయన పరిపాలనా ప్రతిభకు నిదర్శనమని, ఆధునిక నగర రూపకల్పనలో కూడా ఆయన ముందుచూపు స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. దేవాలయాల నిర్మాణం, పునరుద్ధరణ ద్వారా ధార్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటంలో ఆయన పాత్ర అపారమని అన్నారు. ముఖ్యంగా అమరేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని వివరించారు.కృష్ణా జిల్లా ప్రాంతమందు 108 దేవాలయాలు కట్టించాడు. 1807–వీటిలో అమరావతి, చేబ్రోలు, పొన్నూరు, మంగళగిరి ముఖ్యమైనవి. అమరావతి లోని అమరేశ్వర దేవాలయం పునర్నించి దేవాలయానికి పెక్కు హంగులు చేసి తొమ్మిది మంది అర్చకులను నియమించి ఒక్కొక్కరికి 12 ఎకరాలు భూమి ఇచ్చాడు. 09లో మంగళగిరి నరసింహా స్వామి దేవాలయానికి 11 అంతస్తుల గాలి గోపురాన్ని నిర్మించాడు. ఇది 15 మీటర్లు (49 అడుగులు) వెడల్పు, 46.7 మీటర్లు (153 అడుగులు) ఎత్తు కలిగి దేశంలో ఉన్న రాజ గోపురాలలో ద్వితీయ స్థానంలో ఉంది. 1803 లో బాపట్ల లోనిభావన్నారాయణ స్వామి చతుర్ముఖాలయం ఆలయానికి భూదానం చేసాడు. చేబ్రోలులో నిర్మించాడు. గుంటూరు రామచంద్ర అగ్రహారంలోని మల్లీశ్వరస్వామికి భూదానం చేసినట్లు 1193 ఫసలిలో ఉందన్నారు.అలాగే, పిండారీ దండులను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు రక్షణ కల్పించిన ధైర్యవంతుడని, పరిపాలనలో క్రమశిక్షణకు ప్రాముఖ్యత ఇచ్చిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన చేపట్టిన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. వెంకటాద్రి నాయుడు తన శేషజీవితం అమరేశ్వరుని పాదాలకాడ గడిపారని.ఆయన 1817, ఆగష్టు 17 న మరణించినట్లు చరిత్ర రికార్డులు చెబుతున్నాయన్నారు. ఇలాంటి మహనీయుల జీవితాలను నేటి తరాలకు పరిచయం చేయడం అవసరమని, వారి స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వెంకటాద్రి నాయుడు చేసిన సేవలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత ముఖ్యంగా చరిత్రలోని మహనీయుల జీవితం, వారి సేవలను తెలుసుకొని దేశాభివృద్ధికి దోహదపడాలని సూచించారు.కార్యక్రమంలో ముందుగా జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్వో) వెంకటపతి తోపాటు పలువురు అధికారులు శ్రీ వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జీవిత విశేషాలను వివరిస్తూ ప్రసంగాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు శాంతమ్మ, శివరామిరెడ్డి, జాన్ ఇర్విన్, జెడ్పి సీఈవో రామచంద్రారెడ్డి, డిఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, స్టెప్ మేనేజర్ సుబ్బారాయుడు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువత తదితరులు హాజరయ్యారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగులు, లారీల కొరతను పరిష్కరించాలి..!



మరిపెడ , విజన్ ఆంధ్ర : మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగుల కొరత మరియు లారీల కొరతను పరిష్కరించి, రైతులను ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ ,సభ్యులుఆత్మ కమిటి చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు,

మరిపెడ మండలం బురాన్ పురం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సిపిఐ బృందం పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మును పెన్నడూ లేని విధంగా మొక్కజొన్న సాగు విపరీతంగా పెరగడం వలన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం మొత్తానికి ఒకే ఒక కొనుగోలు కేంద్రం ఉండటం వలన రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,కౌలు రైతుల దగ్గర నుండి కొనుగోలు చేయకపోవడం,ఎకరాకు కేవలం 26 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తానని చెప్పడం, ఏకరాకు 40 నుండి 46 క్వింటాల దిగుమతి రావడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారుల బారిన పడి తీవ్రంగా నష్టపోతున్నారని, దీనికి తోడు గన్ని బ్యాగులు సరిపడా లేనందున రైతులు రోజుల తరబడి కల్లాలలో మగ్గుతున్నారని,లారీలు సరిపడా రాక కాంటాలు అయినప్పటికీ బస్తాలు కేంద్రాలలోనే ఉ ంటున్నాయని,అకాల వర్షాలు వస్తే రైతులు తీవ్ర ఇబ్బందులు పడతారని మార్కెట్ అధికారులు స్పందించి వెంటనే రైతాంగానికి ఇబ్బంది కలగకుండా సమస్యలను పరిష్కరించాలని కోరారు,

మరో మూడు నూతన కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు,

ఈ కార్యక్రమంలో సీపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, తురక రమేష్, యాకన్న, వీరేందర్ రైతులు పాల్గొన్నారు,

# బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



లింగాల గణపురం ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలం లోని నెల్లుట్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల రాహుల్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు ఉపేందర్ రెడ్డి పాల్గొనడం జరిగింది వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులుగా ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణను సాధించుకొని తెలంగాణను అభివృద్ధి పథంలో కేసీఆర్ నాయకత్వంలో ఎంతో అభివృద్ధి చేయడం జరిగింది మరియు ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ కూడా ప్రజలను ఇబ్బంది పెడుతూ తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతూ ప్రజలను ఎంత ఇబ్బంది పెడుతున్నారు అని పింపులు ఇవ్వడం జరిగింది కావున ప్రజలు ప్రతిదీ గమనిస్తున్నారు రానున్నది మన ప్రభుత్వమే కేసీఆర్ ప్రభుత్వమే అని ప్రతి ఒక్కరికి తెలియజేయడం జరిగింది బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం

ఈ కార్యక్రమంలో మాజి రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జన్నుతుల సుధీర్ రెడ్డి వార్డు సభ్యులు వంగ సతీష్,గోరిగె సాయిలు, తాండ్ర యాకుబ్,సీనియర్ నాయకులు నల్ల లక్ష్మయ్య ,నల్ల మైసయ్య ,కోయడ భాస్కర్, ఎడ్ల సుధాకర్,నరగోని లింగమూర్తి,పెరబోయిన మల్లయ్య, మరబోయిన కోమరయ్య,ఎం డి రియాజ్, బొట్ల రవి,నల్ల సుధీర్, చిటురి అమృత్,ఎలబోయిన అనిల్,నల్ల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు

# పాపన్నపేట ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేసిన బిజెపి అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి



పాపన్నపేట ఏప్రిల్ 27, విజన్ ఆంధ్ర; మండల కేంద్రంలోని సోమవారం నాడు భారతదేశవ్యాప్తంగా గో సమ్మాన్ ఆహ్వాన అభియాన్ కార్యక్రమాన్ని తలపెట్టడం జరిగింది ఇందులో భాగంగా పాపన్నపేట మండల ఎమ్మార్వో కి నాలుగు మెమోరాండాలు ఇవ్వడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి గవర్నర్ కి ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా మరియు ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ ఇండియా ఎమ్మార్వో లకుద్వారా మన గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించవలసిందిగా అభ్యర్థిస్తూ మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించి మెమోరాండం ఇవ్వడం జరిగింది. భారతీయులు మాతృమూర్తిగా భావించే గోవును వధించడం నేరమని గోవు వల్ల మానవాళికి ఎన్నో రకాల ఉపయోగాలు ఉన్నందున వాటి మనుగడ ప్రశ్నార్థకమవుతున్న సందర్భంలో గోవును వధించకూడదని గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ప్రతి భారతీయుడు కోరుకుంటున్నారు త్వరలో జాతీయ జంతువుగా ప్రకటించబడుతుందని నాయకులు ఆశ భావాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బి.కొండ రాములు ప్రధాన కార్యదర్శిలు, లక్ష్మణ్, భూషణం, ఉపాధ్యక్షులు బాగేష్ ,మల్లేష్, కార్యదర్శులు శంకర్ గౌడ్, తాడేపు శేఖర్ ,నర్సింలు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు వడ్ల నాగేష్ ,మైనార్టీ మోర్చా అధ్యక్షులు గౌస్, యువమోర్చా అధ్యక్షులు జగదీష్, శ్రావణ్ ,రాజు ,కిసాన్ మోర్చా అధ్యక్షులు సంతోష్, మరియు విట్టల్ ,పాపన్నపేట టౌన్ అధ్యక్షులు సుంకరి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు..

## – తక్కువ యూరియాతో ఎక్కువ దిగుబడులు సాధించండి: డా. బద్రు, డా. కిరణ్ బాబు

చేవెళ్ల,ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర): రైతులు తక్కువ యూరియా వినియోగంతోనే అధిక దిగుబడులు సాధించవచ్చని, నేల ఆరోగ్యం కాపాడుకుంటూ సాగు ఖర్చులు తగ్గించుకోవాలని శాస్త్రవేత్తలు డా. బద్రు, డా. కిరణ్ బాబు పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో, వ్యవసాయ శాఖ సహకారంతో సోమవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కందవాడ వార్డులో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శాస్త్రవేత్తలు రైతులతో నేరుగా ముచ్చటిస్తూ పంటల సంరక్షణ, సరైన ఎరువుల వినియోగం, నాణ్యమైన విత్తనాల ఎంపికపై సూచనలు ఇచ్చారు. పంట మార్పిడి పాటించడం ద్వారా భూమి సారాన్ని నిలుపుకోవచ్చని వివరించారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అనుసరించడం వల్ల దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటికి తగిన పరిష్కారాలు సూచించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త వ్యవసాయ సంచాలకులు సురేష్ బాబు, మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్, మున్సిపల్ కౌన్సిలర్ సుచిత్ర బలవంత్ రెడ్డి పాల్గొన్నారు. కందవాడ ప్రాంతానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేల చిత్రపటానికి క్షీరాభిషేకం



జన్నారం, ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర) : ముఖ్యమంత్రి , ఎమ్మెల్యేల చిత్రపటానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వ ర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఆర్యవైశ్యుల కులదై వమైన వాసవి మాత జయంతిని ముఖ్యమంత్రి ఏనుగుల రేవంత్ రెడ్డి రాష్ట్ర పండుగల జాబితాలో చేర్చినందుకు గాను ఆదివారం రోజున జన్నారం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ తో కూడిన చిత్రపటానికి పాలా భిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పోనకల్ గ్రామ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్, మండల ఆర్యవై శ్య సంఘం అధ్యక్షులు పోనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, వర్తక సంఘం అధ్యక్షులు వొజ్జల వామన్, మండల ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి న రేంద్రుల గోపాలకృష్ణ, వర్తక సంఘం కార్యదర్శి ,కో శాధికారులు జక్కు రమేష్, శివరామకృష్ణ ఆర్యవై శ్య సంఘ సోదరీ సోదరీమణులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం భారాసతోనే సాధ్యం

కుల్కచర్ల, ఎప్రిల్ 27(విజన్ ఆంధ్ర) : ప్రజా సంక్షేమం భారాసతోనే సాధ్యం అవుతుందని కుల్కచర్ల మండల భారాస సీనియర్ నాయకులు రాజు, క్రిష్ణయ్య గౌడ్, శ్రీశైలం, నర్సిములు తెలిపారు. భారాస ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కుల్కచర్ల చౌరస్తాలో నాయకులు పార్టీ జెండాను ఎగురవేశారు. నాయకులు మాట్లాడుతూ.... రానున్న రోజుల్లో భారాస మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ప్రజలు భారాస పాలనను కోరుకుంటున్నారని వివరించారు. కార్యక్రమంలో భారాస నాయకులు వెంకట్, రుక్మోద్దీన్, సత్తయ్య గౌడ్, హన్మంతు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ ఇంజనీరింగ్ కళాశాలలో గేట్ కు ఉచిత కోచింగ్ ప్రారంభం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 27 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని ఇంజనీరింగ్ కళాశాలలో గేట్‌కు ఉచిత కోచింగ్ ప్రారంభం అయినట్లు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుపతి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శాతవాహన విశ్వవిద్యాలయం హుస్నాబాద్ ఇంజినీరింగ్ కళాశాలలో గేట్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎక్స్–ఐఈఎస్ అభ్యర్థి చింతల రమేష్ ఉపన్యాసం అందించారు. మే 1 నుండి గేట్‌కు ఉచిత కోచింగ్ తరగతులు ప్రారంభం కానున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. గేట్ సిద్ధత, సబ్జెక్ట్ ప్రణాళిక, సమయ నిర్వహణతో పాటు ఉన్నత విద్య, ఉద్యోగ, పరిశోధన అవకాశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారన్నారు.

వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సతీష్ కుమార్ అభినందించగా, ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుపతి రెడ్డి మరియు అధ్యాపకులు రమేష్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.



# మండలంలో ఘనంగా బిఆర్ ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జన్నారం, ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర) : మండలంలో ని పలు గ్రామాలలో బీఆర్ ఎస్ శ్రేణులు పార్టీ ఆవి ర్భావ దినోత్సవ వేడుకలకు ఘనంగా జరుపుకు న్నారు. బీఆర్ ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకుని సోమవారంరోజున జన్నా రం మండలకేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు పార్టీ జెండాను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నా రు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పార్టీ మండల అధ్యక్షులు గుర్రం రా జారాం రెడ్డి పులమాల వేసి పార్టీ జెండాను ఆవిష్క రించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర సాధనలో బీఆర్ ఎస్ కీలకపాత్ర పోషిం చిందని ప్రజల ఆశయాలను నెరవేర్చడంలో ఎల్ల ప్పుడూ ముందుంటుందని అన్నారు. రైతు సంక్షే మం, అభివృద్ధి కార్యక్రమాలు, పేదల సంక్షేమ పథ కాల అమలులో పార్టీ చేసిన సేవలను గుర్తుచేశా రు. గ్రామస్థాయిలో పార్టీ కార్యకలాపాలను విస్తరిం చి పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు కలసికట్టుగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో కార్యదర్శి సులువ జనార్ధన్, సత్యం, భర త్ కుమార్, ఫజల్ ఖాన్, ప్రభుదాస్, శ్రీనివాస్ గౌడ్, నర్సాగౌడ్, అజిమోద్దిన్, నర్సింహులు,రెడ్డి, రాకేష్, మహేష్, రవి, రాజన్న, భూతం శ్రీను, గట్టు మహేష్, రాజన్న, దాసరి శ్రీను, దేవయ్య, సాగర్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా శ్రీ రామాపురం (రసూల్పూర్) శ్రీ హనుమాన్ మందిర్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

**--కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.**

తాండూరు, ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర) తాండూరు పట్టణ సమీపంలోని రసూల్ పూర్ శ్రీ హనుమాన్ దేవాలయం నూతన చైర్మన్ పాలకవర్గం సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆలయ ఈవో నరేందర్ నూతన చైర్మన్గా రాధాకృష్ణ బాబ్ మరియు పాలకవర్గం సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతనంగా ఏర్పాటైన చైర్మన్ మరియు సభ్యులకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన చైర్మన్ పాలకవర్గం ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ నీరజ బాల్రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కట్ట మైసమ్మ బోనాలు

**- ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఎలుగంటి మధుసూదన్ రెడ్డి.**

షాబాద్, ఏప్రిల్ 27(విజన్ ఆంధ్ర) షాబాద్ మండల పరిధిలోని మాచన్ పల్లి గ్రామంలో కట్ట మైసమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. మహిళలు సంప్రదాయ వేషధారణలో బోనాలు మోసుకుంటూ ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. డప్పుల మోగింపు, పోతరాజుల నృత్యాలతో ఉత్సవం ఉత్సాహంగా సాగింది. అనంతరం వారు భక్తులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రాంతీయ సంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించగా, ఎలాంటి అంతరాయం లేకుండా వేడుకలు సాఫీగా కొనసాగాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# మద్దతు ధర కల్పించేందుకే కొనుగోలు కేంద్రాలు

దౌల్తాబాద్, ఏప్రిల్ 27(విజన్ ఆంధ్ర): రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర కల్పించేందుకే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలయ్య పేర్కొన్నారు. మండలంలోని హైమద్ నగర్, మల్లేశంపల్లి, కోనాపూర్, గొడుగుపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పంటలను నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి అమ్ముకోవాలని సూచించారు. మధ్యవర్తులపై ఆధారపడకుండా ఉండడం ద్వారా సరైన ధర పొందవచ్చని తెలిపారు. దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని రైతులను హెచ్చరించారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనాల దృష్ట్యా కొనుగోలు కేంద్రాల ద్వారా పారదర్శకంగా ధాన్యం సేకరణ చేపడుతోందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మద్దెల స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పడాల రాములు,ఎంపిడివో అఫ్జలుద్దీన్,ఏపీఎం మహిపాల్,సర్పంచులు అలీ,జక్కు యశోద, అందె రుక్మిణి,మద్దెల వనజ,బండారు లాలు,బొక్కల నాగరాజు,ఉప సర్పంచులు రాజు,దీపిక,సీసీలు బాలరాజు,రాజేశ్వర్,కిష్టయ్య,తదితరులున్నారు.



# మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే..

**--కాబోయే సీఎం కేసీఆర్, తాండూరులో మళ్లీ రోహిత్ రెడ్డే ఎమ్మెల్యే.**

**--420 హామీలు ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారు.**

**--పార్టీ ఆవిర్భావ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు.**

తాండూరు ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర) రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది టిఆర్ఎస్ పార్టీయేనని మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ అవుతారని తాండూరులో పైలెట్ రోహిత్ రెడ్డి ఎమ్మెల్యేగా అవ్వడం ఖాయమని టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆవిర్భావ వేడుకల్లో పేర్కొన్నారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసం లో బీఆర్ఎస్ శ్రేణులు పార్టీ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ వచ్చేది టిఆర్ఎస్ ప్రభుత్వం మేనని మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ అవుతారని తాండ్ర ఎమ్మెల్యేగా రోహిత్ రెడ్డి అవ్వడం ఖాయమని వారు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజు గౌడ్, సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, మాజీ మున్సిపల్ చైర్మన్ కోట్రికే విజయలక్ష్మి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దీపా నర్సింలు, మాజీ ఫ్లోర్ లీడర్ శోభారాణి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు నవీన, సుప్రియ, నాగలక్ష్మి, జావేద్, యోగానంద్, సురేష్ నాయక్, నాయకులు ఇర్ఫాన్, బషారత్ అలీ, సలీం, సంతోష్ గౌడ్, రుద్రు పాటిల్, ఇంతియాజ్, భీమ్ సింగ్, అనంత రెడ్డి, బీఆర్ఎస్వి నాయకులు దత్తాత్రేయ, ఇబ్రహీం, వినోద్, సోహెబ్, బాంబినో, కోట్రికే శ్రీకాంత్, ఫైసల్ ఖాన్, అస్ఫక్ పాల్గొన్నారు.

# చిన్నగూడూరు ఎస్ఐ ప్రవీణ్ బదిలీపై సంబరాలు..

**-సైకో ఎస్సై నుంచి విముక్తి పొందాం ..**

**-గ్రామస్తుల హర్షం..**

మరిపెడ, (చిన్న గూడూరు) విజన్ ఆంధ్ర : మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండల కేంద్రంలో ఎస్ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి బదిలీ నేపథ్యంలో గ్రామంలో సంబరాలు అంబరాన్నంటాయి. గ్రామస్తులు బాణాసంచా పేల్చుతూ పండుగ వాతావరణంలో ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ వీధులన్నీ హర్షధ్వానాలతో మార్మోగాయి. కొంతకాలంగా కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తూ, ప్రశ్నించిన వ్యక్తులపై దాడులు చేయడం, అక్రమ కేసులు నమోదు చేయడం వంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్ఐ బదిలీ కావడం గ్రామ ప్రజల్లో ఉపశమనం కలిగించింది. ప్రజలతో అనుచితంగా ప్రవర్తించడం, చిన్న విషయాలను పెద్ద సమస్యలుగా మార్చడం వంటి చర్యల వల్ల గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ వచ్చారు. అంతేకాకుండా, తన పరిధిని దాటి ఇతర గ్రామాల వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం, స్థానిక రాజకీయాల్లో చురుకుగా వ్యవహరించడం, ఇతర శాఖల అధికారుల పనుల్లోనూ జోక్యం చేసుకోవడం వల్ల పరిపాలనలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని గ్రామస్తులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో సాధారణ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు చెబుతున్నారు. "అన్ని గ్రామాల్లో రాజకీయాలు చేస్తూ, ఇతర అధికారుల విధుల్లో జోక్యం చేసుకోవడం వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. చిన్న విషయానికే పెద్ద కేసులు పెట్టి భయాందోళనలకు గురి చేసేవాడు. ఇప్పుడు ఆయన బదిలీ కావడంతో గ్రామానికి శాంతి చేకూరింది. సైకో ఎస్సై నుంచి మా గ్రామం విముక్తి పొందింది" అని గ్రామస్తులు అనిల్, నీలం శంకరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఐ ప్రవీణ్ బదిలీ వార్త తెలిసిన వెంటనే గ్రామస్తులు స్వచ్ఛందంగా వీధుల్లోకి వచ్చి బాణాసంచా కాలుస్తూ సంబరాలు నిర్వహించారు. పరస్పరం మిఠాయిలు పంచుకుని ఆనందం పంచుకున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ బదిలీకి కారణమైన చర్యలు తీసుకున్న తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ లకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ప్రజలకు న్యాయం జరిగేలా పోలీసులు నిష్పాక్షికంగా వ్యవహరించాలని గ్రామ ప్రజలు కోరారు.

